హజ్రత్ మాషుక్ రబ్బానిదర్గాను సందర్శించిన మంత్రి సురేఖ

ఫిబ్రవరి 2,3,4 తేదీలలో ఉర్సు ఉత్సవాలు...



నవతెలంగాణ-మట్టెవాడ

హజ్రత్ మాషుక్ రబ్బానీ ఉర్సు ఉత్సవాలకు విస్తృత ఏర్పాటు చేయాలని రాష్ట్ర దేవాదాయ మంత్రి కొండ సురేఖ అధికారులను ఆదేశించారు. ఫిబ్రవరి 2,3,4 తేదీల్లో ఉర్సు లోని హజ్రత్‌మాషుక్‌రబ్బానీ 462 వ దర్గా ఉత్సవాలు జరుగనున్న నేపథ్యంలో తగుఏర్పాట్లు చేయాలన్నారు. సోమవారం ఉర్సుదర్గాను క్షేత్రస్థాయిలో సందర్శించిన మంత్రి సమర్థవంతంగా నిర్వహించడానికి అధికారులకు తగు సూచనలు చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ మసీదు పరిసర ప్రాంతాలు పరిశుభ్రం గా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరిచాలని త్వరలో సీఎంను దర్గాకు తీసుకురానున్నానని అన్నిఏర్పాట్లు ఫిబ్రవరి 2 లోగా పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిసిపి బారీ, ఏసిపి బోనాల కిషన్, దర్గా పీఠాధిపతులు నవీద్ బాబా, ఉబెద్ బాబా, మగ్దూమ్ మోహియొద్దిన్, బల్దియా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గొల్లకురుమలను ఇబ్బంది పెట్టవద్దు

నవతెలంగాణ-మట్టెవాడ



రెండో విడత గొర్రెల పంపిణీ కోసం డీడీలు కట్టిన గొల్లకురుమలకు గొర్రెల పంపిణీ చేయకుండా ఇబ్బంది పెట్టడం సరైన పద్ధతి కాదని తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా కన్వీనర్, 40 డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవిఅన్నారు. సోమవారం తెలంగాణ గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఉర్సు కురుమవాడలోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పరికి మధుకర్, జిల్లా ఉపాధ్యక్షులు గడ్డి రవి, కావటి సారయ్య, జిల్లా కమిటీ సభ్యులు నాంచారి కుమారస్వామి, పులిపాటి శ్రీనివాస్, కొమ్ము రాజు,కుండే రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో వెలిసిన ప్రైవేట్ భవనం..!

- అనుమతులు లేకుండానే భవన నిర్మాణాలు..
- కన్నెత్తి చూడని టౌన్ ప్లానింగ్ అధికారులు



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధి ప్రభుత్వ భూమిలో ప్రైవేట్ భవన నిర్మాణం యదేచ్ఛగా సాగుతున్నప్పటికీ బల్దియా టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం కనీసం కన్నెత్తి చూడక పోవడం గమ నార్హం. ప్రభుత్వ స్థలంలో ఎటువంటి అనుమతులు లేకుండా రెండంతస్తుల భవనం నిర్మిస్తున్నారని తద్వారా రోజురోజుకు ప్రభుత్వ స్థలాలు కనుమరుగవుతున్నాయని చర్చ సాగుతుంది. 14వ డివిజన్ తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర ఎస్ఆర్‌నగర్‌లో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్రూం ప్రక్కన యదేచ్ఛగా డబుల్ బెడ్రూం వలే రెండు అంతస్తుల భవన నిర్మాణాలు ప్రైవేట్ వ్యక్తులు చేపడుతున్నారు. ఇలాంటి నిర్మాణాలు బల్దియా టౌన్ ప్లానింగ్ అధికారులకు కనుసైగల్లోనే జరుగుతున్నయనే అనుమానాలు రేకెత్తుతున్నాయి. ప్రభుత్వ భూము ల్లో గుడిసెలు వేసుకున్న గుడిసవాసులను బలవంతంగా గుడిసెల నుండి ఖాళీ చేసిన సంఘటనలు లేకపోలేదు. కానీ బడా బాబులు రెండు అంతస్తుల బిల్డింగ్ నిర్మిణం జరుగుతున్నా సంబంధింత టౌన్‌ప్లానింగ్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు.

ఈ వ్యవహారమంతా అధికారులకు తెలిసి జరుగుతుందా తెలియక జరుగుతుందా అనే సంశయం నెలకొని ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ భూముల్లో ఎలాంటి అను మతులు లేకుండా రెండు అంత స్తుల భవనం కట్టిన వారి పైన చట్ట రీత్య చర్యలు తీసుకోవాలని పలువురు గుసగుసలాడుకుంటు న్నారు. ఏది ఏమైనప్పటికీ కమిషనర్, ప్రజాప్రతినిధులు, టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోని ప్రభుత్వ స్థలంలో యదేచ్ఛగా రెండు అంతస్తుల భవన నిర్మాణం చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే..

వృత్తిదారులు మరింత చైతన్యవంతం కావాలి


నవతెలంగాణ-పర్వతగిరి



వత్తిదారులు, గొర్రెల కాపర్లు చైతన్యవంతం కావాలని పర్వతగిరి ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో సోమవారం జీఎంపీఎస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎస్సై విష్కరించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ గొల్ల కురుమలు, గొర్రెల, మేకల పెంపకందారులు వత్తితో పాటు సామాజిక రంగాల్లో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పరికి మధుకర్, జిల్లా సహాయ కార్యదర్శి చందు మల్లేష్ యాదవ్, బండి సాయిలు, కత్తుల శ్రీశైలం, కుంట రాంబాబు, నాగుల రాంబాబు, కుంట రాజు, వీకేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు యాకూబ్, వడ్డే కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీల కోసం 'అమ్మకోసం ఆప్'పై శిక్షణ

నవతెలంగాణ-మట్టెవాడ



ప్రతి గర్భిణీని పరీక్షించి, ప్రమాద కర లక్షణాలను గుర్తించే సమాచారాన్ని అమ్మకోసం అనే ఆప్ ద్వారా తెలుసుకోవచ్చని డీఎంహెచ్ ఓ డాక్టర్ కాజీపేట వెంకట రమణ అన్నారు. డీఎంహెచ్ఓ అధ్యక్షతన జిల్లా కార్యాలయంలో సోమవారం అమ్మ కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఆప్‌పైన ఆరోగ్య కార్యకర్తలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రతిగర్భిణీ ఆరోగ్య పరిస్థితిని అమ్మ ఆప్ ద్వారా తెలుసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు డాక్టర్ సంతోషిని, డాక్టర్ ఉదయ్ సింగ్, డాక్టర్ జ్యోతి, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, జ్ఞాన సుందరి ఇన్చార్జ్ డిపిహెచ్ఎన్ఓ, పిహెచ్ఎంలు విజయ, మేరీ, నితిన్ రెడ్డి, డిడిఎం నాగరాజు, రోగ్యకార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు అమలు చేయాలి


నవతెలంగాణ-నర్సంపేట

ఎన్నికల్లో పేదలకు, రైతులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఏఐకేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కేశెట్టి సదానందం, ఎంసీపీఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం అఖిల భారత సమాఖ్య, అఖిల భారత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అనుమాల రమేష్, సాంబయ్య, బాబు, కుమారస్వామి, బిందు, జయ, కోమలి, సమ్మక్క లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఏఐకేఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎండి.ఇస్మాయిల్ సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ టి వెంకటస్వామి కి ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా 8 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు.ప్రభుత్వం వెంటనే 2 లక్షల రూపాయలు, రైతుల పంట రుణాలను మాఫీ చేయాలని, రైతు భరోసా కింద ఎకరాకు 15వేల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జక్క అశోక్, టి.చేరాలు ఎనబోతుల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు

నవతెలంగాణ-ఎలకతుర్తి



ద్విచక్ర వాహనం అదుపు తప్పి ఇద్దరు యువకు లకు తీవ్ర గాయాలైన సంఘ టన మండల కేంద్రంలోని శ్రీ సత్యసాయిగార్డెన్ వద్ద హను మకొండ-సిద్దిపేట రహదారిపై చోటుచేసుకుంది. మండలంలోని దామర గ్రామానికి చెందిన ఎండి.రియాజుద్దీన్, ఆలకుంట ప్రవీణ్‌లు పెట్రోల్ పంపు కు వెళ్తుండగా లారీనీ తప్పించబోయి అదుపుతప్పి కింద పడ్డారు. ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. వారిని ఎస్సై గోదారి రాజకుమార్, 108 వాహనం ద్వారా వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి తరలించారు.

ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- రాష్ట్ర అటవీ, దేవాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ



నవతెలంగాణ-వరంగల్

ప్రజల సమస్యలను శీఘ్రగతిన పరిష్కరించాలని రాష్ట్ర అటవీ దేవాదాయ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ అధికారులను ఆదేశించారు. సోమ వారం వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో మంత్రి స్వయంగా పాల్గొని జిల్లాకలెక్టర్ పీ.ప్రావీణ్య, జీడబ్ల్యూ ఎంసీ కమిషనర్ షేక్‌రిజ్వాన్‌బాషా, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాఖేడేలతో కలసి ప్రజల నుండి వివిధ సమస్యలపై 55 వినతులు స్వీకరించి త్వరగా పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులతో పాటు హైద్రాబాద్ ప్రజాభవన్ లో వరంగల్ జిల్లాకు సంబంధించిన రెండు విడతల్లో వచ్చిన దరకాస్తులను వేగవంతంగా పరిష్కరించాలన్నారు. ప్రజాపాలన దరఖా స్తులపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నదని ప్రజలు అందించిన దరఖాస్తులపై ఇప్పటికే ప్రభుత్వ అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి అర్హులైన వారికి పథకాలు అమలు చేసేలా చూస్తామని అన్నారు. ఒకసమస్యపై దరఖాస్తుదారుడు పలుమార్లు ప్రజావాణికి రాకుండా పరిష్కారం అయి పోవాలని, రెవెన్యూ భూసంబంధిత సమస్యలలో న్యాయబద్ధంగా పరిష్కరించాలన్నారు. అర్హులకు సంక్షేమ ఫలాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఆరు గ్యారెంటీల ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణలో ప్రభుత్వ అధి కారులు చిత్తశుద్ధితో పనిచేశారని అభినందించారు. ఇదే స్పూర్తితో ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వీకరించిన దరకాస్తులలో క్షేత్ర స్థాయిలో అర్హులైన లబ్ధిదారులను నిష్పక్షపాతంగాసర్వే చేయాలన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రోడ్లు, డ్రైనేజీలు పరిశుభ్రత పాటిస్తు న్నాయని, దీన్ని కొనసాగించాలన్నారు. ప్రభుత్వ పథకాలు అమలులో అధికారులు అవినీతి రహిత సేవలు అంకితభావంతో అందించాలని, పనితీరు సరిగా లేని అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని మంత్రి హెచ్చరించారు.



అనంతరం జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రజావాణిలో ప్రజలు అందించిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో సాఫ్ట్‌వేర్‌లో పొందుపరచి తద్వారా ప్రజలకు సమాచారం అందేవిధంగా చూస్తామని, సకాలంలో పరిష్కారం అయ్యేవిధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. హైదరాబాద్ ప్రజాభవన్‌లో వరంగల్ జిల్లాకు చెందిన రెండు విడతల్లో వచ్చిన 266 దరకాస్తులను సంబంధిత అధికారులకు పంపుతూ ఆర్డీవోను నోడల్ అధికారి నేతృత్వంలో వేగవంతంగా పరిష్కరించుటకు చర్యలు తీసుకొంటు న్నామని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డీఆర్‌డీఏ పీడీ ఎం.సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

బల్దియా లో ప్రజావాణికి 57 వినతులు

వరంగల్ మహా నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో అదనపు కమీషనర్ లు,వివిధ విభాగాల ఉన్నతాధికారులు హాజరై ప్రజల నుండి వినతులను స్వీకరించి పరి ష్కార నిమిత్తం ఆయా విభాగాలకు చెందిన అధికారులకు అందజేశారు.

ఈ సందర్భంగా స్వీక రించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా 10 ఇంజనీరింగ్, 7 హెల్త్, సానిటేషన్, 8 ప్రాపర్టీ టాక్స్, 31టౌన్ ప్లానింగ్, 1 ఉద్యాన వన విభా గాలకు మొత్తం 57 ఫిర్యాదులను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్‌లు అని సుర్ రషీద్,రవీందర్, ఎస్ఈలు కృష్ణారావు, ప్రవీణ్ చంద్ర,సిటీ ప్లానర్ వెంకన్న, బయాలజిస్ట్ మాధవరెడ్డి, డీఎఫ్ ఓ శంకర్ లింగం, హెచ్ ఓ రమేష్, డిప్యూటీ కమిషనర్ రవీందర్, టీపీఆర్ఓ రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డైరెక్టర్ త్రివిక్రమ్‌పై చట్టారీత్యా చర్యతీసుకోవాలి

- ఐద్వా, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన



నవతెలంగాణ-మట్టెవాడ

ఇటీవల విడుదలైన గుంటూరుకారం సినిమాలో ప్రపంచ మేధావులైన కారల్‌మార్క్స్, లెనిన్ పేర్లను సినిమాలో యాక్షన్ చేసే విలన్లకు మేధావుల పేర్లు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తూ వరంగల్ ఎస్2 థియేటర్ ముందు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం పెద్దఎత్తున నిరసనను చేపట్టారు. ఐద్వా జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొక్క చరణ్ అధ్యక్షతన నిర్వహించిన నిరసనలు డైరెక్టర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున నినాదాలు గుంటూరు కారం చిత్ర దర్శకుడు త్రివిక్రమ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ధర్నాను ఉద్దేశించి వారు మాట్లాడుతూ 'గుంటూరు కారం' సినిమాకు డైరెక్టర్‌గా వ్యవహరించిన త్రివిక్రమ్ ప్రపంచ మేధావులను కించపరుస్తూ పేర్లు పెట్టడం చాలా దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. వెంటనే డైరెక్టర్ త్రివిక్రమ్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేసారు. డైరెక్టర్ త్రివిక్రమ్ సమాజానికి బహిరంగ క్షమాపణలు చెప్పాలని ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షాన దేశవ్యాప్తంగా ప్రజా సంఘాలు ఆందోళనలు చేపడుతాయని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నగర సహాయ కార్యదర్శి కాంపల్లి అనిత, నాయకులు ప్రతిభ, రజియా, సుల్తానా, షమీనా, పర్వాహన ఎస్ఎఫ్ఐ నాయకులు జిల్లా మహేష్, యశ్వంత్, జగన్, ఉమేష్, డివైఎఫ్ఐ నాయకులు వలి, యాకుబ్ పాషా, కుమార్, ప్రభు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నానమియా తోటకు పట్టాలు ఇవ్వాలి

- మంత్రికి వినతి పత్రం అందజేసిన సీపీఐ(ఎం) బృందం



నవతెలంగాణ-వరంగల్

ఉర్సు శివారు కరీమాబాద్ నానమీయతోట సర్వే నంబరు 340,341 ప్రభుత్వ భూముల్లో గత 26 ఏళ్లగా 250 కుటుంబాలు పక్కా ఇల్లు నిర్మించుకొని జీవనం కొనసాగిస్తున్నారని వారికి 58 జీవో ప్రకారం పట్టాలు ఇవ్వాలని అటవీ, పర్యాటక, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, కలెక్టర్ ప్రావీణ్యలకు సీపీఐ(ఎం) అధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముక్కెర రామస్వామి మాట్లాడుతూ ఎక్కువగా మైనార్టీ, బీసీ, దళిత పేద కుటుంబాలు కూలిపనులు చేసుకుంటు కుటుంబాలను పోషించుకుంటున్నారన్నారు. ఈ ప్రాంతంలో అనేకసార్లు గత ప్రభుత్వం 58 జీవో ప్రకారంగా పట్టాలిస్తామని విచారణ చేసి ఫోటోలు తీసుకుపోయిన రెవిన్యూ అధికారులు, గత ప్రభుత్వం పట్టాలు ఇవ్వలేదని అన్నారు. అనేకసార్లు పేదలు వినతి పత్రాలు, ధర్నాలు, రాస్తారోకోలు చేసిన ఫలితం లేదని అన్నారు. ఈ కాలనీలోని ప్రజలకు రేషన్‌కార్డులు, ఆధార్ కార్డులు, రోడ్లు, డ్రైనేజీ, గుర్తింపు కార్డులు, కరెంటు, మంచి నీటి, ఇంటి పన్నులు తదితర పనులు చెల్లిస్తున్న అప్పటికి ఇప్పటివరకు పేదలకు పట్టాలు రాలేదని అన్నారు. ఇటీవల కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం పేదల పక్షాన ఉంటున్న ప్రభుత్వం ఈ జిల్లా మంత్రిగా 58 జీవో ప్రకారం పట్టాలు ఇచ్చి పేదలను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి అక్బర్ ఖాన్, ఎండీ ఆలం పాల్గొన్నారు.

గురుకుల ప్రవేశాలకు నేడే తుదిగడువు

పర్వతగిరి : 2024-25 విద్యా సంవత్సరానికి గాను వుమ్మడి గురుకుల పాఠశాలల్లో ఐదవ తరగతి ప్రవేశాలకు నేటి వరకు గడువు ఉందని గురుకు ల పాఠశాలల జిల్లా సమన్వయ అధికారి, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్ సమ్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

మిషన్ భగీరథ, పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే ఆగ్రహం

- ఢీఫ్లోరైడ్ ప్రాజెక్టు వినియోగంకై ప్రణాళికలు రూపొందించాలని ఆదేశం



నవతెలంగాణ-నర్సంపేట

మిషన్ భగీరథ, పారిశుధ్య పనుల నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం క్యాంప్ కార్యాలయంలో మున్సిపల్ పరిధిలో మిషన్ భగీరథపనులు, పారిశుధ్యం, ఇతర అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానంగా పట్టణంలో మిషన్ భగీరథ పనులు అస్తవ్యస్తంగా మారాయని కాంట్రాక్టర్‌లు పైప్‌లైన్ పనులకై తవ్విన రోడ్లకు మరమ్మత్తు పనులు చేపట్టకపోవడం వల్ల ప్రజలు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వెనువెంటనే ధ్వంసమైన రోడ్లను వేగవంతంగా మరమ్మత్తులు చేపట్టాలన్నారు. మార్చి నెలచివరి వరకు లక్ష్యంగా ఎంచుకొని పనులు పూర్తిచేసి ప్రజలకు శుద్ధిమైన నీటిని సరఫరా చేయాలని ఇంజనీరు అధికారుల సూచించారు. పట్టణ ప్రజలకు నీటి సరఫరా చేయడానికి ప్రత్యమ్నాంగా అశోక్ నగర్ ఢీఫ్లోరైడ్ ప్రాజెక్టును వినియోగించడానికి తగిన ప్రణాళికలను సిద్ధంచేయాలన్నారు. పారిశుధ్య పనులు ఎప్పకప్పుడు చేపట్టకపోవడం వల్ల మురికి నీరు ఎక్కడిక్కడా నిలిచి, చెత్తచెదారం రోడ్లపైనే ఉండడం వల్ల దుర్గంధం వెదజల్లి ప్రజలు జ్వరాలు, ఇతర అంటువ్యాధుల భారిన పడాల్సిన వస్తుందన్నారు. వెంటనే పారిశుధ్య పనులు నిరంతరం చేయడానికి తగిన చర్యలు చేపట్టాలని కమిషనర్ వెంకటస్వామిని ఆదేశించారు. అంగడీ ప్రాంగణంలో రూ.2కోట్లతో నిర్మించిన కూరగాయల మార్కెట్ సముదాయం నిరుప యోగంగా మారడమేమిటని ప్రశ్నించారు. వెంటనే ఉ పయోగంలోకి తీసుకరావడానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

రియల్ ఎస్టేట్ వెంచర్‌ల అనుమతులు, గ్రీన్ ల్యాండ్‌ల రక్షణకు సంబంధించి సమాచారాన్ని నివేదించాలని టౌన్‌ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటిలోని అన్నివిభాగాల్లో సిబ్బందిని నియమించుకోవాలని పట్టణంలో మౌళిక సౌకర్యాలు కల్పించడంలో ఎక్కడ నిర్లక్ష్యం చేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ నాయిని వెంకటస్వామి, ఏఈ, టౌన్ ప్లానింగ్ అధికారులు, మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య, కౌన్సిలర్‌లు బత్తినిరాజేందర్, ఎలకంటి విజయ్‌కుమార్, పెండెం లక్ష్మీ, ములుకల వినోద, ఓర్సుఅంజలి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జేడీ కార్యాలయంలో జీఎంపీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మట్టెవాడ



హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన 2024 క్యాలెండర్ ఆవిష్కరణ సభను సోమవారం జేడి కార్యాలయం దగ్గర నున్న వెటర్నరీ అసోసియేషన్ బిల్డింగ్ లో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన పశువు సంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ (జేడి) కేవీ.నారాయణ ముఖ్యఅతిథిగా హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం ముద్రించిన క్యాలెండర్‌లో ఈ నెలలో గొర్లకు మేకలకు ఏ వ్యాధి వస్తుందో ఆ వ్యాధికి ఏ మందులువాడాలో ముద్రించడం హర్షణీయమని ఇదిపెంపకం దారులకు ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథ కాల కోసం కేటాయించిన జీవోలు కూడా ఈ క్యాలెండర్‌లో ముద్రించడం వల్ల పెంపకం దారులకు అవగాహన కలుగుతుందని అన్నారు.ఈ క్యాలెండర్ ప్రభుత్వానికి పెంపకందారులకు మధ్యన వారధిగా నిలుస్తుందని అన్నారు. భవిష్య త్తులో పెంపకం దారులకు వత్తి. సంక్షేమం పథకాలు. గొర్లు, మేకలకు వస్తున్న రోగాలపై. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నేషనల్ లైవ్ స్టాక్ మిషన్‌పై అవగాహన సదస్సులు నిర్వహిస్తామని దీన్ని పెంపకందారులు ఉపయోగించుకోవాలన్నారు. నిరంతరం సంఘం పెంపకం దారులు ఎదుర్కొన్న సమస్యలు మా దృష్టికి తీసుకొస్తున్నారని వాటి పరిష్కారం కోసం కషి చేస్తున్నామని భవిష్యత్తులో కూడా చేస్తామని హామీ ఇచ్చారు.

జర్నలిజం ప్రొఫెసర్ దాడ బోయిన శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ అనేక సంఘాలు ఉన్నప్పటికీ గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం కార్యకర్తలు నిరంతరం గొర్ల కాపరులు ఎదుర్కొన్న సమస్యలు వాటి పరిష్కారం కోసం వారికి రావాల్సిన హక్కుల కోసం నిరంతరం పోరాటం నిర్వహిస్తూ ఉన్నారని వారన్నారు. గతంలో వరంగల్ నగరంలో విలీన గ్రామాలకు గొర్లపంపిణీ లేదని ప్రకటించినప్పుడు జీఎంపీఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌ను ముట్టడించి విలీన గ్రామాలకు గొర్లు వచ్చేవిధంగా సంఘం పోరాటం చేసిందని ఈ పోరాటంలో ప్రత్యక్షంగా నేను కూడా పాల్గొన్నానని భవిష్యత్తులో జరిగే పోరాటాలకు ప్రత్యక్షంగా పరీక్షంగా పాల్గొని అండగా ఉంటానన్నారు.

జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్యా మాట్లాడుతూ గత ప్రభుత్వం గొల్లకురుమల కోసం ఆర్భాటంగా గొర్ల పంపిణీ ప్రకటించి కొద్ది మందికి పంపిణీ చేసి 73లో 950 మందికి అప్పులు తెచ్చి డీడీలు కట్టి రెండేళ్ల అవుతున్న గొర్ల పంపిణీ చేయలేదని అందుకోసమే ఆ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించాలని ఈ ప్రభుత్వం కూడా గొర్ల కాపరుల కు గొర్ల పంపిణీ నగదు బదిలీ ద్వారా చేయాలని గొర్రెలు, మేకలకు వస్తున్న రోగాలకు సరిపోయేవిధంగా మందులు పంపిణీ చేయాలని గొర్రెలు మేకల మేదకోసం జీవోలను పకడ్బందీగా అమలు చేసి సొసైటీలకు కేటాయించాలని, చనిపోయిన గొర్లకాపరులకు రూ.10 లక్షల బీమా ఇవ్వాలని లేనిపక్షంలో ఈ ప్రభుత్వానికి కూడా గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో షిప్ ఏడి వి.వెంకటేశ్వర్లు, డాక్టర్లు ప్రవీణ్ కుమార్, వినయ్ కుమార్, ఓయూ విద్యార్థి నాయకులు చిన్నాల యశ్వంత్, గంటి సమ్మయ్య, బండారి నారాయణ, నాయిని శ్రీకాంత్, గండ్రకోటి కుమార్గా, రాజు, ఉడుత సమ్మయ్య, దాసరి చేరాలు, గండ్రకోటి పవన్, పెరుగు రవి, మాజీ సర్పంచ్ దాడి మల్లయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE CHAIRMAN, MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL - CUM - I ADDITIONAL DISTRICT JUDGE : AT WARANGAL.
O.P.NO. 779 / 2022.

BETWEEN:
Malyala Vamshi Krishna ... Petitioner
AND
Vanaparthy Sathyanarayana and others. ... Respondents.

To
R1) Vanaparthy Sathyanarayana, S/o. Buchiraj @ Buchivenkaiah, Age: 25 years, Occu: Driver, R/o. H.No. 60-1-9, Battupalli. village, Kazipet, Hanamkonda Mandal, Hanamkonda District. Cell No.9100869677.
R2) Meeripelly Ashok, S/o. Mallesham, Age: Major, R/o. H.No.2-4-1562, Near Sumangali Function Hall, Ashok Colony, Hanamkonda, Warangal.

NOTICE

Please take notice that the above named petitioner filed the above OP for grant of compensation against you respondents No.1 and 2 and other Respondents and the case is posted to 01-02-2024 for your appearance. Therefore you are hereby informed to be present on 01.02.2024 at 10.30 am before the said court in person or through Advocate failing which the matter will be decided exparte.

(BY ORDER OF THE COURT)
AMBATI SRINIVAS & AMBATI RAJKUMAR, ADVOCATES, WARANGAL.

SUMMONS TO THE DEFENDANTS 5 TO 8
IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT JANGAON
O.S.NO.39 OF 2016

Between :-
Soma Venkanna @Venkateshwarlu ...Plaintiff
AND
Enuguthala @ Enukathala Somaiah @ Somanatham & Others ...Defendants

To
Defendant NO.5: Chiluveru Shoba, W/o. Suresh, aged : 50 years, Occ: Household, R/o. H.No.39-67/1, Guburgutta, Sanjay Ghandi Nagar, Jagadgirigutta, Ranga Reddy District.
Defendant No.6: Rajarapu Aruna, W/o. Ganesh, Aged : 46 years, Occ: Household, R/o. H.No.P972-2-27, Kummariwada, Ursu, Warangal.
Defendant No.7: Segum Anitha, W/o. Srinivas, Aged : 44 years, Occ: Household, R/o. Aripirala Village, Thorrur Mandal, Mahabubabad District.
Defendant No.8 : Oruganti Revathi, W/o. Raghu, Aged : 40 years, Occ : Household, R/o. H.No. 17-11-58, KUmmariwada, Ursu, Warangal.

Please take notice that the above named plaintiff filed a suit for specific performance of contract against Enuguthala @ Enukathala Somaiah @ Somanadham and others. Since Enuguthala @ Enukathala Somaiah @ Somanadham died, you were brought on record his legal representatives. The summons issued to you through court, and Regd. post were returned un-served as you are not residing in the given address.

Thus you are here by summoned to attend the above said court either in person or through an advocate on 30-01-2-2024 at 10.30 A.M. to answer the said suit, failing which, the matter will be decided in your absence.

// BY ORDER OF COURT //
M. JAN REDDY ADVOCATE
Jangaon
Date:22-1-2024 CELL:9849585196

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి : కలెక్టర్



నవతెలంగాణ-సుబేదారి

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశపు హాల్ లో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, అధికారులు పాల్గొని వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు 45 వినతులను అందజేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన వినతులను ఆయా శాఖల అధికారులు త్వరితగతిన పరిష్కార చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డిఓ ఏ. శ్రీనివాస్ కుమార్ , ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

టీజీఓ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి సురేఖ



నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ వరంగల్ జిల్లాల టిజీఓ నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంత్రి కొండా సురేఖ ఆవిష్కరించారు. తెలంగాణగెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్, హనుమకొండ, వరంగల్ జిల్లా ల సభ్యులు అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ను పర్యావరణ,అటవి, దేవాదాయ శాఖా మాత్యులు కొండ సురేఖ ఆవిష్కరించారు. మంత్రి మాట్లాడుతూ జిల్లా గెజిటెడ్ అధికారులు ప్రభుత్వ పథకాలను ప్రజలకు సమర్ధవంతంగా అందజేస్తూ జిల్లా ప్రగతికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్ర మం ఎన్నమనేని జగన్ మోహన్‌రావు అధ్యక్షతన జరుగగా వరంగల్ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, కార్యదర్శి ఫణి కుమార్, డాక్టర్ ప్రవీణ్ కుమార్, కిరణ్ కుమార్ గౌడ్, రాజేష్ కుమార్, సురేష్ కుమార్, మాధవరెడ్డి, వెంకటేశ్వర్లు, ఆస్నాల శ్రీనివాస్, రాజేష్ కుమార్, సుధీర్ కుమార్, రామచంద్ర రావు, మైదం రాజు హాజరైనారు.

రెండు రోజుల్లో వివరణ ఇవ్వాలి

- జౌళి శాఖ ఏడీని ఆదేశించిన జిల్లా కలెక్టర్



నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లా మడికొండ శివారులో ఏర్పాటు చేసిన టెక్స్టైల్ పార్క్ లో జరిగిన అవకతవకలపై రెండు రోజులలో వివరణ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఏడీని ఆదేశించారు. హన్మకొండ కలెక్టరేట్లో సోమవారం జరిగిన గ్రీవెన్స్ సెల్ లో పార్కుకు చెందిన లబ్ధిదారులు తమకు జరిగిన మోసంలో బ్యాంక్ అధికారులు, బిల్డర్లు, పాలకవర్గం, పవర్‌లూమ్స్ కంపెనీ యజమాని భాగస్వాములయ్యా రని వివరించారు. ఈ విషయంపై సిబిఐతో విచారణ జరిపించాలని వినతి పత్రాన్ని అందజేశారు. స్పందించిన కలెక్టర్ జిల్లా జౌళి శాఖ ఏడిని టెక్స్‌టైల్స్ పార్క్‌లో జరిగిన అవకతవకలపై రెండు రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆమె ఆదేశించారు.

క్రెటా న్యూ జనరేషన్ కారు ఆవిష్కరించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ భీమారం బస్టాండ్ సర్కిల్ 1వ డివిజన్ పరిధిలో ఉన్న హ్యూండై కార్ షోరూం లో క్రెటాన్యూ జనరేషన్ కారును వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వల చేసి అనంతరం కేక్ కట్ చేసి కార్ ను ఆవిష్కరించి షోరూమ్ యాజమాన్యానికి,సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 1వ డివిజన్ కార్పొరేటర్ అరుణ కుమారి, హసన్ పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి,1వ, 55వ డివిజన్‌ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, హ్యూండై కార్ షోరూం యజమాన్యం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విదేశాల్లో ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-సుబేదారి



తెలంగాణ ప్రభుత్వం, కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ కింద రిజిస్టర్డ్ రిక్రూట్మెంట్ ఏజెన్సీ అయిన తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) జపాన్,జర్మనీలలో నర్సింగ్ ఉద్యోగ అవకాశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోందని జిల్లా ఉపాధికల్పన అధికారి ఎం.మల్లయ్య తెలిపారు. ఈ నేపథ్యంలో టామ్‌కామ్ ఈనెల 24న ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తోందన్నారు. వరంగల్ పోచమ్మ మైదాన్‌లో ఆపిల్ స్కూల్ ఆఫ్ నర్సింగ్, బొల్లికుంట వాగ్దేవి స్కూల్ ఆఫ్ నర్సింగ్, హనుమకొండ రామ్‌నగర్ లైఫ్‌లైన్ స్కూల్ ఆఫ్ నర్సింగ్, ఆర్డీవో ఆఫీస్ ఎదురుగా, కంచరకుంట, వరంగల్‌లో శ్రీ రెమా స్కూల్ ఆఫ్ నర్సింగ్ లలో ఎన్‌రోల్ మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. 22-30 ఏళ్ల మధ్య గల బీఎస్సీ నర్సింగ్/ జీఎన్ఎం, ఏఎన్ఎం డిప్లొమా హోల్డర్లు జపాన్‌లో నర్సింగ్ ఉద్యోగ అవకాశాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

ఎంపికైన అభ్యర్థులు నెలకు రూ.1.5 లక్షల నుండి రూ.1.8 లక్షలు అందిస్తారని జర్మనీలో నర్సింగ్ అప్రెంటీస్ షిప్ ప్రోగ్రామ్ కోసం, 18-28 సంవత్సరాల వయస్సులో ఇంటర్మీడియట్లో 60 శాతం లేదా అంతకంటే ఎక్కువ మార్కులు సాధించిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. జర్మనీలో ప్లేస్ మెంట్ లో ఎంపికైన అభ్యర్థులు శిక్షణ సమయంలో నెలకు రూ.1లక్ష స్టైపెండ్, ఉద్యోగ నియామకం తర్వాత నెలకు రూ.3లక్షల జీతం పొందుతారన్నారు. జపనీస్, జర్మన్ భాషలపై రెసిడెన్షియల్ శిక్షణ, జపాన్, జర్మనీలలో పని చేయడానికి అవసరమైన అదనపు వృత్తిపరమైన నైపుణ్యాలు ఎంపికైన అభ్యర్థులకు తరువాత హైదరాబాద్‌లో అందించబడతాయని డిఈఓ మల్లయ్య తెలిపారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

- ఎస్‌వీడీజీ చంద్రశేఖర్ ఆర్య

నవతెలంగాణ-హనుమకొండ

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు కూడా కార్పొరేట్ స్కూల్లో చదువుతున్న విద్యార్థులకు దీటుగా అన్ని రంగాల్లో రాణించాలని లయన్ ఎస్‌విడిజి కే.చంద్రశేఖర్ ఆర్య అన్నారు. సోమవారం హనుమకొండ న్యూశాయంపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జాగీర్) విద్యార్థులకు లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320ఎఫ్ వారు లయన్స్ క్వెస్ట్ ఇంప్లిమెంటేషన్ ప్రోగ్రాంలో భాగంగా నోట్ పుస్తకాలు స్కిల్ డెవలప్మెంట్‌కు సంబంధించిన పలు పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం హెచ్ఎం దేవమని అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్విడిజి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా అన్ని రంగాల్లో రాణించాలని ప్రభుత్వ పాఠశాలలోనే అర్హత గల, అంకితభావం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని వారి నేతృత్వంలో చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు వార్షిక పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ మార్గం ప్రభాకర్ రీజినల్ చైర్ పర్సన్ సుభాష్ చార్టెడ్ ప్రెసిడెంట్ రాజేశ్వరి రీజినల్ సెక్రటరీ నిర్మల, ఉపాధ్యాయులు చంద్రమోహన్, రవీందర్ రాజు, మహేశ్వరి, నరేందర్, కిరణ్ కుమార్, సుల్తానా, సౌందర్య తదితరులు పాల్గొన్నారు.



లింగ వివక్షతను రూపుమాపాలి : జిల్లా కలెక్టర్





నవతెలంగాణ-సుబేదారి

కుటుంబ వ్యవస్థలో మార్పు రావాలని, ఆడ మగ బేధాలు వద్దని, వివక్షతను రూపు మాపాలని జాతీయ బాలికా దినోత్సవ వేడుకల సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా మిషన్ శక్తి జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం జిల్లా సంక్షేమ అధికారి అధికారి కే.మధురిమ అధ్యక్షతన జరిగింది. కలెక్టర్ సిక్తాపట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరై తొలుత బాలికా సంరక్షణ, విద్యాసాధికారత కోసం ఏర్పాటు చేసిన బ్యానర్‌పై తొలి సంతకం చేసి ప్రతి ఒక్కరూ విధిగా బాలికా సాధికారత కోసం కృషిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గోడపత్రికను ఆవిష్కరించి మాట్లాడుతూ బాల బాలికల సంరక్షణలో అధికారులు అంకిత భావంతో పనిచేయడం అభినందనీమని ఆడపిల్లలపట్ల వివక్ష రూపుమాపాలంటే ముందుగా కుటుంబ వ్యవస్థలో మార్పు రావాలన్నారు. జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆడ, మగ అనే తేడాలుపిలిచే పిలుపులో ఉండాలి తప్ప మనం చూపించే ప్రేమాభిమానాలలో ఉండకూడదని ఆడ, మగ బండికి ఇరువైపులా ఉండే చక్రాల్లాంటి వారని ఏ ఒక్కరూ లేకపోయినా సమాజం ముందుకెళ్లదని అన్నారు.

సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆడ పిల్లలు వివక్షకు గురవుతున్నారని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ వివక్ష ఎక్కువగా ఉన్నదని ఈ జాడ్యాన్ని రూపుమాపాలంటే ముందు కుటుంబ వ్యవస్థలో మార్పు రావాలని అం దుకు ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులు కావాలన్నారు. గర్భంలో పెరుగుతున్నది ఆడపిల్ల అని తెలియగానే గర్భవిచ్చిత్తికి పాల్పడడం జరుగుతుందని ఈ అసాంఘీక చర్యలకు అడ్డు కట్ట వేయడానికి 1994 గర్భస్థ లింగ నిర్ధార ణ నిరోధక చట్టం 2003లో అమెండ్మెంట్ చట్టం వచ్చిందని చట్టానికి విరుద్ధంగా నిర్వహించే కేంద్రాలపై నిఘా ఉంచాలని బాధ్యులపై చర్యలకు వైద్యారోగ్య, పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని అన్నారు.అవసరమైతే సదరు కేంద్రాల లైసెన్స్‌లు రద్దుచేయాలని సూచించారు. ఆడ పిల్లలను వద్దనుకుంటే వారిని ప్రభుత్వానికి అప్పగిస్తే వారి బాధ్యత చూసుకుంటుందన్నారు. ఆడ పిల్లలకు రక్షణ సంరక్షణ కల్పించుటకు విద్యాహక్కు చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం,లైంగిక నేరాల నుండి రక్షించే చట్టం, బాలకార్మిక నిర్మూలన చట్టం, బాలల అక్రమ రవాణాచట్టం వీటి అమలుకు పోలీస్, వైద్యారోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, కార్మిక శాఖ,విద్యా శాఖలు ఉన్నాయని వారికి అనుసంధానంగా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, బాలల న్యాయ మండలి ఉన్నదని తెలియచేసారు. ఆడ పిల్లలకు కస్తూర్బాగాంధీ విద్యాలయాలు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ గురుకుల పాఠశాలలున్నాయని చిన్న నాటి నుండే లక్ష్యం దిశగా అడుగులు వేసి ఇష్టపడి చదివి ప్రయోజకులు కా వాలని ఆకాంక్షించారు. బాలికల సంరక్షణలో బాలల హక్కులు కాపాడటంలో అంకితభావంతో పనిచేస్తున్న అధికార యంత్రాంగాన్ని ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు.

జిల్లా సంక్షేమ అధికారి కే.మధురిమ మాట్లాడుతూ జిల్లాలోని 3 ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధి గ్రామాలలో బాల బాలికలకు ఏచిన్న సమస్య రాకుండా గ్రామ మండల పట్టణ స్థాయి కమిటీలను బలోపేతం చేసి బాలల రక్షణ సంరక్షణ కోసం కృషి చేస్తున్నామన్నారు. బాల బాలికల రక్షణ విషయంలో సమస్యలు ఉత్పన్నం కాకుండా ప్రజల్లో అవగాహన కల్పించి ఆశించిన మార్పు కోసం ఎదురు చూస్తున్నామన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, మహిళాభివద్ధి శిశు సంక్షేమ, పోలీస్,చైల్డ్ హెల్ప్ లైన్ సమన్వయంతో లింగ నిర్ధారణ నిరోధక చట్టం పై గ్రామీణ ప్రాంతాలలో విస్తత స్థాయిలో ప్రచారం చేయడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, డీఆర్డీఓ ఆకవరం శ్రీనివాస కుమార్, డీఎంహెచ్ ఓ డాక్టర్ బి.సాంబశివరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవిలత, జిల్లా పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మీ, జిల్లా బాలల పరిరక్షణ అధికారి పి.సంతోష్ కుమార్, జిల్లా మిషన్ కో-ఆర్డినేటర్ డి. కళ్యాణి, సూపరింటెండెంట్ జీ.లక్ష్మి కాంత్ రెడ్డి, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్.ప్రవీణ్ కుమార్, పోషణ అభియాన్ జిల్లా కో-ఆర్డినేటర్ టి.సుమలత, సఖి అడ్మిన్ పి.హైమావతి, కౌన్సిలర్ ఎ.మాధవి, చైల్డ్ హెల్ప్ లైన్ కో-ఆర్డినేటర్ ఎస్.భాస్కర్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీలో ఒక్కరున్నా బయట లక్షలమంది : కూనంనేని

- సమస్యలు ఉన్నంతకాలం ఎర్రజెండా ఉంటుంది



నవతెలంగాణ-హనుమకొండ

అసెంబ్లీలో సిపిఐకి ఒక్క ఎమ్మెల్యే ఉన్నా బయట లక్షలాది మంది కార్యకర్తల బలం ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు అన్నారు. నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్‌లో సిపిఐ వరంగల్ పార్ల మెంటు నియోజకవర్గం పరిధిలోని సీపీఐ ముఖ్య కా ర్యకర్తల సమావేశం హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ పేదలు, కార్మికులు, కష్ట జీవుల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులేనన్నారు. సమస్యలు ఉన్నంతకాలం ఎర్రజెండా ఉంటుందని, కమ్యూనిస్టులను మించిన త్యాగధనులు లేరని అన్నారు. పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు సాధిస్తామనే విశ్వాసం తనకు ఉందని, లేదంటే పోరాటమే మార్గమని అన్నారు.పేదలకోసం అసెంబ్లీ లోపలా బయటా పోరాడుతామని ఈ పోరాటంలో జైలుకు ఎళ్లేందుకైనా సిద్ధమన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికలలో రాష్ట్రంలో తొమ్మిదిన్నర ఏళ్లపాటు నియంతత్వ పాలన కొనసాగించిన బీఆర్ఎస్‌ను, దేశాన్ని కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెట్టిన కేంద్రంలోని బీజేపీని ఓడించి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఇండియా కూటమిలో భాగంగా రాష్ట్రంలో ఖమ్మం, నల్గొండ, వరంగల్, పెద్దపల్లి, భువనగిరి పార్లమెంటు స్థానాల్లో ఒకటి కేటా యించాలని కాంగ్రెస్‌ను కోరుతున్నట్లు చెప్పారు. పొత్తుధర్మాన్ని పాటించి తమకు ఒకపార్లమెంటు స్థానాన్ని కేటాయించాలన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలకు సన్నద్ధంలో భాగంగానే వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ సిపిఐ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా 101 మందితో వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా కార్యదర్శులు మాజీ ఎమ్మెల్యే రాజారెడ్డి, బి.విజయసారథి, మేకల రవి, కొరిమి రాజ్‌కుమార్, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, మండసదాలక్ష్మి, పాతూరి సుగుణమ్మ, తమ్మెర విశ్వేశ్వర రావు, ఆదరి శ్రీనివాస్, మారుపాక అనిల్, సయ్యద్ వలీఉల్లా ఖాద్రి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్ పాల్గొన్నారు.

బీజేపీ కార్యకర్తలు, గుండాల దాడిని తీవ్రంగా ఖండించాలి

- వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీపై బిజెపి గుండాలు చేసిన దాడిని నిరసిస్తూ సోమవారం హన్మకొండ డీసీసీ ఆధ్వర్యంలో జంక్షన్ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శాంతియుత నిరసన తెలియచేస్తూ ర్యాలీగా హన్మ కొండ పబ్లిక్ గార్డెన్ గాంధీవిగ్రహం వద్దకు చేరుకొని నిరసన తెలియచేయడం జరిగింది.ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జొడో న్యాయ యాత్ర చేస్తున్న సందర్భంగా ప్రజలనుంచి వస్తున్న అనూహ్య స్పందనతో బెంబేలెత్తిపోయిన బీజేపీ గుండాలు అస్సాంలోని సోనిత్ పూర్ జిల్లాలో దాడికి పాల్పడ్డారన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లకు కాంగ్రెస్ భయపడుతోందని వారు కలలు కంటున్నారని ఆయన అన్నారు. ప్ర ధాన మంత్రి నరేంద్ర మోదీ, అస్సాం సీఎంకు కాంగ్రెస్ పార్టీ భయపడదు బిజెపి నరేంద్ర మోడికి వచ్చే ఎన్నికల్లో ఓటమి భయం పట్టుకుందని రాహుల్ గాంధీ పైన జరిగిన దాడి ప్రజాస్వామ్యంపైన జరిగిన దాడి ప్రజాస్వామిక సంఘాలు, విద్యార్థి, యువజన, మహిళ సంఘాలు ఈ దాడులను ఖండించాన్నారు. బీజేపీ కార్యకర్తలు గుండాలు చేసిన దాడిని సభ్య సమాజం తీవ్రంగా ఖండిచాలి.

ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, టిపీసిసి ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య, కార్పొరేటర్లు, తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్ యాదవ్, పోతుల శ్రీమాన్, సయ్యద్ విజయశ్రీరాజాలీ, నెక్కొండ కిషన్, వేముల శ్రీని వాస్, చీకటి శారద ఆనంద్, మానస రాంప్రసాద్, మామిన్ల రాజయ్య యాదవ్, టిపిసిసి బత్తిని శ్రీనివాస్ రావు, టీపీసిసి కార్యదర్శి ఈవి.శ్రీనివాస్‌రావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళా, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ జిల్లా చైర్మన్ కూర వెంకట్, ఎస్‌సి డిపార్ట్‌మెంట్ జిల్లాఅధ్యక్షులు డాక్టర్ రామకృష్ణ, అధ్యక్షురాలు గుంటి స్వప్న, సీనియర్ నాయకులు మహమ్మద్ అంకుష్, నాయిని లక్ష్మా రెడ్డి, నసీమ్ జహన్, సుంచు అశోక్, గుంటి కుమారస్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్ యాదవ్, అంబేద్కర్ రాజు డివిజన్ అధ్యక్షులు, ఎన్ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అస్సాం సీఎం హిమంత్ బిశ్వా దిష్టిబొమ్మ దగ్ధం

ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్రను అస్సాం లో అస్సాం సీఎం అడ్డుకోవడాన్ని నిరసనగా అస్సాం సీఎం దిష్టి బొమ్మను కాంగ్రెస్ భవన్ దగ్గర యూత్ కాంగ్రెస్ కార్యకర్తలుసోమవారం దగ్ధం చేశారు. ఈ సంద ర్భంగా జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రేపల్లె రంగనాథ్ మాట్లాడుతూ జోడో యాత్రను అడ్డుకుంటే రానున్న రోజులలో తెలంగాణలో బీఆర్ఎస్‌కు పట్టినగతే దేశంలో బీజేపీకి పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ కాంగ్రెస్ మాజీఅధ్యక్షుడు కట్ల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు కోడిపాక గణేష్, కాంగ్రెస్ నాయకులు తూర్పుఅధ్యక్షుడు అలుగూరి రాజ్ కుమార్, కేదారి భరద్వాజ్, రహత్ పర్వీన్, భాస్కర్, గోవిందు శ్వేత, నాగరాజు, రెవెల్లి రాకేష్, దాస్, నాగరాజు, వీరగంటి సంజయ్, ప్రకాష్,రాహుల్, మహేష్, రాజు, పవన్, పుణ్ణం చందర్, రిత్విక్, నితీష్, రోహన్ తదితరులు పాల్గొన్నారు.

దళితబంధు నిధుల ఫ్రీజింగ్ ఎత్తివేయాలి

నవతెలంగాణ-దామెర



దామెర మండలంలో గత ప్రభుత్వా హయాంలో దళిత బంధుకు ఎంపికైన 97 మంది లబ్ధిదారులు సోమవారం కలెక్టర్ సిక్తాపట్నాయక్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. దళిత బంధుకు నిధులు తక్షణమే విడుదల చేయాలని గత ప్రభుత్వంలో ఎంపికైన లబ్ధిదారులకు సంబంధించిన నిధులు బ్యాంక్ అకౌంట్ హోల్డ్‌లో పెట్టారని వాటిని విడుదల చేయాలని కోరడంతో కలెక్టర్ సానుకూలంగా స్పందించి సమాచారాన్ని ప్రభుత్వానికి పంపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాగితాల శంకర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఉద్యోగ పరస్పర సహకార సంఘం ఎన్నికలు

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూర్ ఉద్యోగ పరస్పర సహకార సంఘం ఎన్నికలు ఆత్మకూరు మండల కేంద్రంలోని జిఎస్ఆర్ గార్డెన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ఉద్యోగుల సర్వసభ్య సమావేశంలో నూతన సంఘం అధ్యక్షులుగా తాళ్ల చంద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా కందకట్ల కుమారస్వామి, ఉపాధ్యక్షులుగా గుర్రం ప్రభాకర్, కోశాధికారిగా మండ ఆనందం, సంఘం ఆడిటర్, గా జున్ను తుల ఆది రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా ఎన్నికైన నూతన అధ్యక్షులు తాళ్ల చంద్రయ్య ప్రధాన కార్యదర్శి కందగట్ల కుమారస్వామిలు మాట్లాడుతూ ఉద్యోగుల, పరస్పర సహకార సంఘం అభివద్ధికి కషి చేస్తామన్నారు. సంఘం సభ్యుల సమన్వయానికి కృషి చేస్తూ సభ్యుల సంక్షేమానికి పాటు పడతామన్నారు ఎన్నికల్లో తమను ఎన్నుకున్న సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

24న గణితం టాలెంట్ టెస్ట్

నవతెలంగాణ-హన్మకొండ

ప్రభుత్వ,జిల్లా పరిషత్, మోడల్ స్కూల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్ హెచ్ఎంలు, గణిత ఉపాధ్యాయులకు తెలంగాణ గణిత ఫోరం హనుమకొండ జిల్లా వారి ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రతి మండలంలో ఈనెల 24న ఆయా మండల కేంద్రం పాఠశాలలో గణిత ఫోరం మండల బాధ్యులు గణిత టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తారని తెలిపారు. ప్రతి పాఠశాల నుండి ముగ్గురు తెలుగు మీడియం నుండి ముగ్గురు ఇంగ్లీష్ మీడియం నుండి అనుమతించాలి. ఆరోజు ఉదయమే పరీక్ష నిర్వహించి ఫలితాలు ప్రకటించి పిల్లలను మధ్యాహ్నం బడికి పంపించవలసి ఉంది. ప్రతి మండలం నుండి గెలుపొందిన మొదటి ముగ్గురు తెలుగు మీడియం, మొదటి ముగ్గురు ఇంగ్లీష్ మీడియం విద్యార్థులను ఆయా పాఠశాలల హెచ్ఎంలు జిల్లా కేంద్రంలో 27న ఉదయం 10 గంటలకు జరుగు టాలెంట్ టెస్ట్ కు రీజనల్ సైన్స్ సెంటర్, వరంగల్ వద్దకు పంపించాలని విజ్ఞప్తి చేశారు.

క్రీడాలతోనే మానసిక ఉల్లాసం : ఎస్సై



నవతెలంగాణ-శాయంపేట

క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎస్సై దేవేందర్ అన్నారు. శాయంపేట గ్రామంలో స్థానిక సర్పంచ్ కందగట్ల రవి తండ్రి సమ్మయ్య స్మారకార్థం శాయంపేట యూత్ వాలీబాల్ టోర్నమెంట్ లను నిర్వహించగా 17 టీంలు పాల్గొన్నాయి. సోమవారం ఫైనల్ మ్యాచ్లో కరీమాబాద్, శాయంపేట టీములు పోటీపడ్డాయి. క్రీడల ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్సై దేవేందర్ పాల్గొని మాట్లాడుతూ యువకులు సన్మార్గంలో పయనిస్తూ సమాజ సేవకు పాటుపడాలని ఆకాంక్షించారు. ప్రథమ స్థానంలో నిలిచిన కరీమాబాద్ జట్టుకు రూ.5 వేల నగదు పురస్కారం, ద్వితీయ స్థానంలో నిలిచిన శాయంపేట జట్టుకు రూ.3వేల నగదు పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కందగట్ల రవి, ఎంపీఓ రంజిత్ కుమార్, టోర్నమెంట్ నిర్వాహకులు గాజుల మొగిలి, క్రీడాకారులు పాల్గొన్నారు.

నగరంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం ఉద యం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు విద్యుత్ సర ఫరా నిలిపివేయడం జరుగుతుందని డీఈ మల్లికార్జున్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కృష్ణకాలనీ, స్టేషన్‌రోడ్, వరంగల్ చౌరస్తా, రామ్‌కీ, గ్రె యిన్ మార్కెట్, దయానంద కాలనీ, లక్ష్మీపురం, శివనగర్, ఏఎస్ రెడ్డి నగర్, లకు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు, రంగసాయిపేట, మహంకాళి టెంపుల్ ప్రాంతం, హంస బేకరీ, గొల్లవాడ, కుమ్మరివాడ, నాయుడు పంపు, గణపతి ఇంజనీరింగ్ కాలేజ్, పెరుకవాడ చమ్మన్, మజీద్, ఎస్ఆర్ఆర్ తోట, బీరన్నకుంట, మాము నూరు టౌన్, కుమ్మరిపల్లి,ప్రభుత్వ డైరీ ఫార్మ్, పీవీఎస్ఆర్ వెటర్నరీ కాలేజ్, రామన్నపేట, బట్టల బజార్ ఇంతజార్ గంజ్ పోలీస్‌స్టేషన్ ఓఎస్‌నగర్, పాపయ్యపేటచమన్, దేశాయిపేట్, బాలాజీనగర్ ఎంహెచ్‌నగర్ నజరత్‌పురం, కొత్తవాడ, డాక్టర్స్ కాలనీ బ్యాంక్ కాలనీ మర్రి వెంకటయ్య కాలనీ, రామ్నాథ్ పూరి ఫిల్టర్ బెడ్ ప్రాంతాలకు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ నిలిపివేయడం జరుగు తుందని పేర్కొన్నారు.

ఎల్లమ్మ బోనాల ఉత్సవాల్లో రేవూరి

నవతెలంగాణ-ఆత్మకూరు



మండలంలోని బ్రాహ్మణపల్లి లో సోమవారం గౌడకులస్తులు కాటమయ్య గుడి వద్ద ఎల్లమ్మ బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. గౌడ కుల పెద్దలు ఎమ్మెల్యే ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కక్కెర్ల రాధిక రాజు కాంగ్రెస్ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్ ప్యాక్స్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, ఆత్మకూరు సర్పంచ్ పర్వతగిరి రాజు, చౌళ్లపల్లి సర్పంచ్ కంచె రవికుమార్, కక్కెర్ల రాధిక రాజు గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
3
జనగామ
మంగళవారం | జనవరి 23, 2024 | www.navatelangana.com

కాల్వ పునరుద్ధరణ పనులు పరిశీలించిన అధికారులు



నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని తీగారం గ్రామంలోని మెయిన్ కెనాల్ కాల్వ-1 ఎల్‌ను సోమవారం ఇరిగేషన్ అధికారులు నియోజకవర్గ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిరా ఆదేశాల మేరకు డీఈ సంపత్, ఏఈ యాసర్, అధికారులు కాల్వను పరిశీలించి కాంట్రాక్టర్ సత్యమూర్తి, ప్రాజెక్ట్ మేనేజర్ ధనుంజయ్‌లను కాలువ పునరుద్ధరణ చేపట్టాలని ఆదేశించారు. తాందారుపెళ్లి నుండి తీగారం వరకు ఉన్న కాలువలో పిచ్చి మొక్కలు తొలగిస్తూ నీటి మట్టాన్ని పెంచుతూ రైతుల పంట పొలాలకు నీటిని అందిస్తానని రైతులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో తీగారం ఉప సర్పంచ్ కలకోట అనిల్ కుమార్, మండల నాయకులు కలకోట మెసయ్య, సింగపురం అశోక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించేతత్వం 'నవతెలంగాణ' ఇజం

- సీఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-రఘునాథపల్లి

సమాజంలో అందరి పక్షాన నిలబడే 'నవతెలంగాణ' దినపత్రిక ప్రజల పక్షాన నిలిచి ప్రశ్నించే తత్వం ఉన్న పత్రిక అని జనగామ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం రఘునాథపల్లి సర్కిల్ కార్యాలయంలో నవతెలంగాణ నూతన క్యాలెండర్ ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రజాశక్తి నేడు నవతెలంగాణ పత్రికగా వ్యవహరిస్తుందని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేసే పత్రిక నవతెలంగాణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ రఘుపతి, రిపోర్టర్ చింతకింది కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వేం నరేందర్ రెడ్డిని కలిసిన రవి యాదవ్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులుగా నియమితులైన మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డిని సోమవారం ఆయన నివాసంలో జనగామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉడత రవి యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో వీరిద్దరూ తెలుగుదేశం పార్టీలో పని చేసిన విషయం తెలిసిందే.

కాంగ్రెస్ నేతలను కలిసిన జిల్లా నాయకులు



నవతెలంగాణ-లింగాలఘనపురం

ప్రభుత్వ సలహాదారులుగా నియమితులైన మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డిని ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా నియమితులైన టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులుడాక్టర్ మల్లు రవి సోమవారం వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి, బిట్ల బాబు, బిట్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.



నేలపోగులలో డీపీవో విచారణ

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నేలపోగుల గ్రామపంచాయతీలో జరిగిన అవకతవకలపై ఈ నెల 4న డీపీఓ జనగామకు ఫిర్యాదు చేయగా సోమవారం డీపీవో రంగాచారి నేలపోగుల పంచాయితీకి వచ్చి గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. డీపీవోకు ఉపసర్పంచ్ ఆవుల ఎల్లమ్మ చెక్కులు డ్రా చేసే విషయంలో ఉపసర్పంచ్ తెలవకుండా ఉపసర్పంచ్ సంతకం సర్పంచ్ ఫోర్జరీ చేసి డబ్బులు డ్రా చేశారని డిపిఓకి ఎంపీటీసీ గుగ్గిళ్ల నర్సయ్య తెలియజేశారు. ఇట్టి విషయంపై మరోసారి కలెక్టర్‌కి, డిపిఓకి ఉన్నతాధికారులకు మరో అప్లికేషన్ అందజేశారు. ఈ విషయంపై డిపిఓ కార్యదర్శి నాగరాజును పిలిచి రికార్డులను, డ్రా చేసిన చెక్కులన్నీ సమాచార చట్టం 2005 ప్రకారం ఎంపీటీసీకి ఇవ్వాల్సిందిగా సూచించడం జరిగింది. అట్టి పత్రాలు వచ్చిన తర్వాత దానిపైన విచారణ జరిపి బాధ్యులపై చర్య తీసుకుంటామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆవుల ఎల్లమ్మ వార్డు సభ్యులు నకీర్త మల్లేష్, గైని బిక్షగౌడ్, కందగట్ల సుదర్శనం, కందగట్ల మురళి, నాకీర్త యాదగిరి, గైని ప్రవీణ్, కందగట్ల భాస్కర్, జోగు ఆంజనేయులు, జనగాం నరసింహ, స్థానిక నరసింహులు గ్రామపంచాయతీ సిబ్బంది ఉప్పలయ్య, జయమ్మ, ప్రమీల, నరేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



గణిత టాలెంట్ పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-జఫర్‌గడ్

మండల స్థాయి గణిత ప్రతిభా పరీక్ష పోటీలు మండలంలోని మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహించినట్లు గణిత ఫోరం కన్వీనర్ పెనుమాటి వెంకటేశ్వర్లు తెలియజేశారు. మండల నోడల్ అధికారి ఎండి పర్వేజ్ చేతుల మీదుగా ఈ ప్రతిభా పరీక్ష పోటీలను ప్రారంభించారు. జఫర్గడ్ మండలంలోని అన్ని జిల్లా పరిషత్, కేజీబీవీ, మోడల్ స్కూల్‌ల నుండి విద్యార్థులు ఈ పరీక్షలలో పాల్గొన్నారు. విజేతల వివరాలు ఇంగ్లీష్ మీడియం విభాగంలో పోతోజు గౌతమి, గుండు రవళి జడ్పీహెచ్ఎస్ కూనూరు ప్రథమ స్థానంలో, యం షైనీ జెడ్‌పిహెచ్ఎస్ తిడుగు ద్వితీయ స్థానంలో నిలిచారని, తెలుగు మీడియం విభాగంలో పీహెచ్.కావ్య హిమ్మత్‌నగర్ ప్రథమ, జి.మాధురి, హిమ్మత్‌నగర్ ద్వితీయ స్థానాల్లో నిలిచారని తెలియజేశారు. విజేతలు ఈనెల 27న జనగామ జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా స్థాయి టాలెంట్ పరీక్షల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ ప్రధానోపాధ్యాయులు గణేష్ రెడ్డి, సీతారామయ్య, సదానందం గణిత ఉపాధ్యాయులు కృష్ణ మోహన్, వెంకటేశ్వర్లు, వసంత ,సుష్మిత, మమత, రాజు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ




నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామానికి చెందిన పద్మశాలి చేనేత లగిశెట్టి మధుసూదన్ సోమవారం మృతి చెందగా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని అశోక్ కుమార్ గౌడ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నర్సింగ రమేష్, సీనియర్ నాయకులు దామెర నాగరాజు, ఎనగందుల భాస్కర్, గడ్డం యాదగిరి, కొండ్ర యోనా, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండ్రు శ్రీకాంత్, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఆకిటి అనిల్, గొరిగె సందీప్ కుడికాల సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కరసేవకులకు సన్మానం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని జీడికల్ గ్రామంలో స్వయంభువుగా వేలసిన శ్రీ వీరాచల జీడికంటి శ్రీరామచంద్రస్వామి దేవాలయంలో అయోధ్యలో శ్రీ రామ మందిరం నిర్మాణం కోసం బాబ్రీమసీదు కూల్చివేతలో పోరాడిన బండ్ల గూడెం గ్రామ కరసేవకులను బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా సోమవారం సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రేమేందర్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కెవిఎల్ఎన్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సోమిడి వెంకట్ రెడ్డి, మండలాధ్యక్షుడు గొరిగె సంపత్, కొండబోయిన సంపత్, కరసేవకులు అల్వాల నర్సిరెడ్డి, శెట్టిపల్లి ప్రభాకర్ రెడ్డి, ఆముదాల రామ నర్సింహరెడ్డి, చల్ల మహేందర్ రెడ్డి, ఆముదాల లక్ష్మారెడ్డి, వేమల్ల ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణి దరఖాస్తులకు సత్వరమే పరిష్కారం

- జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లా వ్యాప్తంగా ప్రజావాణిలో వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అధికారులను ఆదేశించారు.గ్రీవెన్స్‌డే సందర్భంగా సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన అదనపుకలెక్టర్లు పర్మర్ పింకేష్ కుమార్, సుహాసినిలతో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ప్రజలను వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేసి ప్రజాసమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించేందుకు శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. కొడకండ్ల మండలం రామవరం గ్రామానికి చెందిన ఇ.అజయ్ కుమార్ తన కుటుంబానికి చెందిన లేబర్ డిపార్ట్మెంట్‌కు సంబంధించి డెత్ ఇన్సూరెన్స్ కొరకు దరఖాస్తు చేసుకున్నారు. తాను నిరుపేద అయినందున తనకున్న అర్హతల మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లును మంజూరు చేయాలని స్టేషన్‌ఘన్‌పూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కే.రేణుక ప్రజావాణిలో విజ్ఞప్తి చేశారు. దేవరుప్పుల మండలం కడవెండి గ్రామానికి చెందిన ఆర్.సోమయ్య ధరణి పోర్టల్‌లో తమ సమస్యను పరిష్కరించాలని, లింగాలగణపురం మండల కేంద్రానికి చెందిన కే.మల్లారెడ్డి తనకు సదరం సర్టిఫికెట్, పింఛన్ ఇప్పించాలని వినతి పత్రం అందజేశారు. నర్మెట మండలం గౌరవరం గ్రామానికి చెందిన జె.వెంకటేష్ తన భూమికి సంబంధించిన సమస్యను పరిష్కరించాలని అధికారులకు విన్నవించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జడ్పీ సీఈవో అనిల్ కుమార్, డిఆర్‌డిఓ మొగులప్ప, సిపిఓ ఇస్మాయిల్, జిల్లా పౌర సరఫరాల అధికారి రోజా రాణి, సంక్షేమ శాఖ అధికారి జయంతి, వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్, కలెక్టరేట్ ఏవో రవీందర్, డిపిఓ రంగాచారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలను తరలిస్తే అడ్డుకుంటాం

- తల్లిదండ్రుల నిరసన, ఆందోళన



నవతెలంగాణ-జనగామ

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాలను ప్రస్తుతం జనగామ జిల్లా కేంద్రం నుండి సిద్దిపేట జిల్లాకు తరలిస్తే అడ్డుకుంటామని విద్యార్థుల తల్లిదండ్రులు స్పష్టం చేశారు. తమకు తెలియకుండా అధికారులు జనగామ పట్టణ సమీపంలోని పెంబర్తి రోడ్డులో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సిద్దిపేట జిల్లా చేర్యాలకు తరలిస్తున్నారని అందుకు వ్యతిరేకంగా సోమవారం స్థానిక కలెక్టరేట్ ఎదుట నిరసన ఆందోళన నిర్వహించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ శివలింగయ్య కలెక్టర్ పంకజ్‌లతో కలిసి పాఠశాలను ప్రస్తుతం ఉన్న ప్రదేశం నుండి ఎక్కడికి తరలించవద్దని విన్నవించుకున్నారు. ఏదైనా తల్లిదండ్రుల అభిప్రాయాల మేరకు నిర్ణయం తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు చంద్రమౌళి కుమార్, సునీత మాట్లాడుతూ అధికారులు తమ వ్యక్తిగత కారణాల ద్వారా గురుకుల పాఠశాలను ఇక్కడి నుండి తరలించడం సరైందికాదన్నారు. నర్మెట్టలో మంజూరైన ఈ గురుకుల పాఠశాలను అక్కడ వసతులు లేవని జనగామ జిల్లా కేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇక్కడ పర్మినెంట్ స్ట్రక్చర్ లేదని జిల్లా సిద్దిపేట జిల్లా చేర్యాలకు తరలించడానికి అన్ని ఏర్పాట్లు చేశారన్నారు. విద్యార్థులకు తల్లిదండ్రులకు ఇష్టం లేకుండా ఇక్కడనుండి పాఠశాలను తరలిస్తే ఊరుకోమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు అపర్ణ, అనిత, యాదగిరి, సుకన్య, ఉదయమూర్తి, అరుణ, కవిత తదితరులు పాల్గొన్నారు.

గణితంపై ఆసక్తి పెంచేందుకు టాలెంట్ టెస్ట్ : రమేష్





నవతెలంగాణ-పాలకుర్తి

గణితం పట్ల విద్యార్థులలో ఆసక్తి పెంపొందించడానికి గణితం టాలెంట్ పరీక్షలు దోహదపడతాయని తెలంగాణ గణిత ఫోరం మండలాధ్యక్షులు ఓరుగంటి రమేష్ అన్నారు. సోమవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి గణితటాలెంట్ పరీక్షలో ప్రథమ స్థానం బి.సంధ్య, జడ్‌పిహెచ్ఎస్ గూడూర్, ద్వితీయ స్థానం జె.నితిన్, చెన్నూర్, తృతీయ స్థానం కే.అంజలి, జెడ్పిహెచ్ఎస్ మల్లంపల్లి జె.సాయిపూజ, టీఎస్ డబ్ల్యూఆర్ఎస్ పాలకుర్తి విద్యార్థులు ఈనెల27న జరిగే జిల్లాస్థాయి పరీక్షకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలకుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాయం శోభారాణి పాల్గొని విజేతలకు తెలంగాణ గణిత ఫోరం మండల శాఖపక్షాన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలుగులోకి తెచ్చేందుకు టాలెంట్ టెస్ట్‌లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని గణిత ఉపాధ్యాయులు దీప ప్రవీణ్ కుమార్, పాపయ్య శోభ, ఆశ్లేష తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘనపురం : టీఎంఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో జరిగిన మండల స్థాయి గణిత టాలెంట్ టెస్ట్ పరీక్షలో తెలుగు మీడియంలో లోకేష్, జెడ్పిహెచ్ఎస్ లింగాలఘనపూర్, జీ.కార్తీక్ జెడ్పిహెచ్ఎస్ చిటూర్, పీ. రూప, జెడ్పిహెచ్ఎస్ నవాబుపేట, ఇంగ్లీష్ మీడియంలో ఆర్.స్నేహ జెడ్పిహెచ్ఎస్ నవాబుపేట, బి.పూజిత, టి.ఎస్ఎం.ఎస్ లింగాలఘనపూర్, కె.అక్షయ జెడ్పిహెచ్ఎస్ నవాబుపేట ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలుపొందారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ పి.విష్ణుమూర్తి, మండల శాఖ టీఎంఎఫ్ అధ్యక్షుడు యు.శ్రీనివాసులు, లింగాలఘనపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్, టిఎంఎఫ్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి సంపతయ్య పాల్గొన్నారు.

ఉత్సాహంగా చెకుముకి సైన్స్ సంబురాలు

- 14,000 మందిపైగా పరీక్షకు హాజరు



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లాలోని వివిధ మండలాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల్లో పాఠశాల స్థాయి చెకుముకిసంబరాలు చాలా ఉత్సాహంగా కొనసాగుతున్నాయని జేవీవీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తడకమల్ల బ్రహ్మం, లింగంపల్లి దయానంద తెలిపారు. సోమవారం మహబూబాబాద్ మండలంలో జమాల్లపల్లి హైస్కూల్ నుంచి హెచ్ఎం వెంకటేశ్వర్లు జిల్లా అధ్యక్షులు తడకమల్ల బ్రహ్మం మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ సంబరాలు విద్యార్థినీ, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని చిన్న నాటి నుండే కలగజేసి, ప్రశ్నించే తత్వాన్ని కలిగించే ప్రశ్నపత్రాన్ని రూపొందించడం ఆనందించదగ్గ విషయమన్నారు. ముడుపుగల్లు నుండి ప్రధానోపాధ్యాయులు జిలకర శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి తేలుకుంట్ల తేలు కుంట్ల సునీత మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తు పోటీ ప్రపంచంలో అడిగే ప్రశ్నలు కఠినంగా హాస్యాస్పదంగా ఉంటుందని, ఆలోచన కలిగించే చెకుముకి ఇలాంటి ప్రశ్నలు వారి భావ జీవితానికి ఎంతో తోడ్పడతాయన్నారు. కురవి మండలం నుంచి, జిల్లా చెకుముకి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాహిద్ మాట్లాడుతూ మానసిక ఒత్తిడి తగ్గిస్తుందన్నారు. చెకుముకి కన్వీనర్ విజయరాజ్, మండల ప్రధాన కార్యదర్శి తక్కెళ్ళపల్లి వీరభద్రం, సీరోలు మండలం కాంపల్లిలో హెచ్ఎం కూరపాటి శంకర్ మాట్లాడుతూ గతంలో మా విద్యార్థులు రాష్ట్ర స్థాయి వరకు కూడా వెళ్లినట్లు తెలిపారు. డోర్నకల్ మండలం మోడల్ స్కూల్లో కాంపటి.బిక్షపతి, మరిపెడ మండలం, సీతారాంపురం హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు మందాటి రామచంద్రు మాట్లాడుతూ సమకాలీన, సామాజిక అంశాలను విద్యార్థుల స్థాయిలో ఆలోచింపజేసే విధంగా ప్రశ్నలు రూపొందించడం విద్యార్థులలో మనో ధైర్యాన్ని నింపుతుందన్నారు. మండలాధ్యక్షులు బయగానీ రామ్మోహన్, గ్లోబల్ మోడల్ స్కూల్ నందు ప్రిన్సిపాల్ బెన్ని థామస్ చెకుముకి కన్వీనర్ సుభాన్, నరసింహులపేట టీఎస్ మోడల్ నందు మండల బాధ్యులు శేషు ,పాణి, నెల్లికుదురు మండలం మునగలవీడులో హెచ్ఎం స్వప్న, పెద్దగూడూరు మండలం తీగలవెనిలో సంపత్, కొత్తగూడ, గంగారం మండలాల్లో రెండు మండలాల నోడల్ ఆఫీసర్, లక్ష్మీనారాయణ, మండలాల బాధ్యులు పులుసం సాంబయ్య, రాకేష్ శర్మ, వెనుక వీరస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారి తడకమల్ల బ్రహ్మం లింగంపల్లి దయానంద్, సాహితీ శ్రీనివాస్, ఇంతటి విజయవంతటికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ ఈరోజు నిర్వహించని వారు రేపు పరీక్ష నిర్వహించాలని కోరారు.

27న గ్రంథాలయ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో అడిషనల్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఈనెల 27నఉదయం 11.30 గంటలకు సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు గ్రంథాలయ సెక్రటరీ తూర్పాటి శ్రీలత ఒక ప్రకటనలో తెలిపారు.

సీతారాములకు ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-జనగామ

అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలోని దేవాలయంలో సీతారాములకు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ ఉమామహేశ్వర గుడిలో జిల్లా కలెక్టర్ పాల్గొని సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కోర్టు ఆవరణలో..

బాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా సోమవారం జిల్లా కోర్ట్ సముదాయంలోని బార్ అసోసియేషన్‌లోసీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.న్యాయవాదుల సహకారంతో నాలుగు వందల మందికి కోర్టులో అన్న ప్రసాదం పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో బార్అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

- వైస్ ఎంపీపీ వీరయ్య

నవతెలంగాణ-చిన్నగూడూరు

పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని వైస్ ఎంపీపీ పిల్లి వీరయ్య అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహంలో డ్రైనేజీ నీరుతో విద్యార్థులు ఇబ్బందులు పడుతుడడంతో ఉపాధ్యాయులు వైస్ ఎంపీపీ దృష్టికితీసుకెళ్లారు. వెంటనే స్పందించి సొంత ఖర్చులతో జేసీబీ సహాయంతో పరిసరాలను శుభ్రం చేయించారు. ఎస్ఓ లలిత, ఏఎన్ఎం వనిత, ఉపాధ్యాయునీలు, విద్యార్థులు, సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.



SUMMONS TO THE DEFENDANT
IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT JANGAON
O.S.NO. 17 OF 2024

BETWEEN :
Chinthala Venkatesh
Chinthala@Gandham Priyanka ...Plaintiffs

AND

To Whom so ever may it concern and others ...Defendants

To,
To Whom so ever may it concern

NOTICE

Please take notice that the above named plaintiffs filed a suit for declaration of Legal Heir against you before the above said Hon'ble court. The summons are order by the Hon'ble court through publication for filing objections if any, if any person having any objections he has to appear before the Hon'ble court on 06-02-2024 at 10.30 A.M., in person or through council to answer the suit, failing which the case will be decided in your absence in favour of the plaintiffs.

// BY ORDER OF THE COURT//
REDDABOINA RAJU
M.A.,B.Ed.,LL.B
MOTE SAMPATH
ADVOCATES-JANGAON
CELL : 9640425006



ఎన్‌పీడీసీఎల్ సీఎండీని కలిసిన 327 యూనియన్ నాయకులు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

విద్యుత్ ఉద్యోగుల యూనియన్ 327 నాయకులు సోమవారం జనగామ కలెక్టరేట్లో ఎన్‌పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. విద్యుత్ శాఖపై అధికారులతో నిర్వహించే సమీక్ష సమావేశానికి వచ్చిన సందర్భంగా ఆయనను కలిసిన వారిలో 327 యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం ఐలేష్, రాష్ట్ర చీఫ్ వైస్ ప్రెసిడెంట్ నరేందర్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, సెక్రెటరీ కోతి విజయ్ కుమార్, నరోత్తం రెడ్డి, చిరంజీవి, బాలరాజు, వీరస్వామి ఉన్నారు.



ముళ్ల చెట్ల తొలగింపు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని కొత్తపల్లి గ్రామం నుండి మండల కేంద్రానికి వెళ్లే రోడ్డుకు ఇరువైపులా ముళ్లచెట్లను ఫిషర్ మాన్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పిట్టల రాజు ఆధ్వర్యంలో సోమవారం తొలగించారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర ఆదేశాల మేరకు లింగాలగణపురం కొత్తపల్లి రోడ్డుకు ఇరువైపులా చెట్లతో మూసుకో పోవడంతో ఆమె దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే చెట్లను తొలగించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దిలీప్ రెడ్డి, జి .చంద్రశేఖర్, బి.బాబురావు, కే.అంజయ్య ఎస్.కృష్ణ, కే.శ్రీను, పి.ఆంజనేయులు, టి.సాయి కుమార్, డిజాని తదితరులు పాల్గొన్నారు.



యశ్వంతపూర్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ మండలంలోని యశ్వంతపూర్ గ్రామంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో పార్టీ ఆదేశానుసారం కాంగ్రెస్ గ్రామ కమిటీని ఎంపీటీసీ మెరుగు బాలరాజ్ గౌడ్, సీనియర్ నాయకులు కట్ట కృష్ణ, కాముని శ్రీనివాస్, ఎండి సర్వర్ల ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గడ్డం రవి, ఉపాధ్యక్షులుగా కాముని సహదేవ్, యూత్ అధ్యక్షులుగా దూడల నాగరాజు, ఉపాధ్యక్షులుగా బొట్ల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా దాసరి సతీష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



కళాకారులకు డప్పులు పంపిణీ

నవతెలంగాణ-జఫర్‌గడ్

సోమవారం మండల కేంద్రంలో డప్పు కళాకారులకు స్టేషన్‌ఘనపూర్ మాజీ మార్కెట్ చేర్మెన్ అన్నేబోయిన బిక్షపతి డప్పులు పంపిణీ చేశారు. నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ సింగపురం ఇందిర ఆదేశాల మేరకు మాజీ మార్కెట్ చైర్మెన్ అన్నేబోయిన బిక్షపతి ఆర్థిక సహకారంతో డప్పుకళాకారుల కోరిక మేరకు డప్పులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం యూత్ వైస్ ప్రెసిడెంట్ తాటికాయల రాజేందర్, జాఫర్‌గడ్-2 గ్రామశాఖ అధ్యక్షులు నీలం రాజయ్య, సీనియర్ నాయకులు సింగరపు వెంకట్ రామనర్సయ్య, మారాపెల్లి బాబు, ఎండి జాఫర్, గుడ్డెటి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

ప్రభుత్వ సలహాదారు, మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డిని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సోమవారం పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ప్రభుత్వ సలహాదారుగా ఉమ్మడి వరంగల్ జిల్లాకు అవకాశం కల్పించడం పట్ల ఆమె సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పాలకుర్తి మండల ఇన్చార్జి హనుమాండ్ల తిరుపతి రెడ్డి, ఇండియన్ ఓవర్సీస్ తెలంగాణ చాప్టర్ కార్యదర్శి బొబ్బల రమణారెడ్డి, నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కళ్యాణం జరిపించిన ఎంపీపీ చిట్ల



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామంలో అయోధ్యలో శ్రీ రాముడి ప్రాణప్రతిష్ఠ సందర్భంగా సోమవారం గ్రామంలోని శ్రీ హనుమాన్ దేవాలయంలో జనగామ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షురాలు, ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి సీతారాముల కళ్యాణంలో పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
మహబూబాబాద్
మంగళవారం | జనవరి 23, 2024 | www.navatelangana.com

ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం తెలంగాణ ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ క్యాలెండర్‌ను మహబూబాబాద్ జిల్లా ఇంటర్ విద్యాధికారి సమ్మెట సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రెబ్బ శ్రీనివాసరావు, రాష్ట్ర అధ్యక్షులు నారాయణ, స్టేట్ అడ్వైజర్ కమిటీ సభ్యులు కుమారస్వామి, జిల్లా కమిటీ సభ్యులు శివరామకృష్ణ, నర్సయ్య, మల్లయ్య, అనిత తదితరులు పాల్గొన్నారు.

చెంచుల ఆచార సాంప్రదాయాలపై విద్యార్థుల అధ్యయనం



నవతెలంగాణ-పెద్దవంగర

చెంచులు ఆచార సంప్రదాయాలు, జీవన శైలి, ఆహారపు అలవాట్ల గురించి మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయుడు ఎండీ షౌకత్ అలీ ఆధ్వర్యంలో అధ్యయనం కల్పించారు. మండలానికి బిక్షాటన కోసం వచ్చిన చెంచు తెగకు చెందిన రాములు, గోపాల్ వారి ఆచార సంప్రదాయాలు, కుటుంబ నేపథ్యాన్ని పిల్లలకు వివరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు మాట్లాడుతూ చెంచులు వాగులు, వంకలు, చెట్లు, పుట్టలే వారి సావాసం అని, నాగరిక సమాజానికి నుంచి విసిరేసినట్లు దూరంగా అడవుల్లో జీవిస్తారని తెలిపారు. అనంతరం విద్యార్థులు చెంచుల తలపాగా ధరించి, ప్రత్యక్ష అనుభూతిని పొందారు. క్షేత్రస్థాయిలో అధ్యయనం ద్వారా విద్యార్థులు విషయ పరిజ్ఞానాన్ని మరింతగా పెంపొందించుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో చెంచులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మూత 'బడి' తెర్చుకునేనా..?

- అన్ని గ్రామాల్లో పాఠశాల ఉండాలన్న సీఎం రేవంత్ రెడ్డి
- జిల్లాలో మూతబడిన ప్రభుత్వ పాఠశాలలు 160
- పల్లెలకు 'దూర'మైన విద్య
- సౌకర్యాలు కల్పిస్తేనే సర్కారు బడికి భవిత

నవతెలంగాణ-తొర్రూరు

ప్రతీ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఉండాలి. అందుకు తగిన ప్రణాళికలు రూపొందించండి అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇటీవల విద్యాశాఖ పై నిర్వహించిన సమీక్షలో అధికారులను ఆదేశించారు. దీంతో మూతపడిన పాఠశాలల అంశం చర్చకు వస్తుంది. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందన్న సాకుతో మూసివేసిన బడులను తెరిపించాలని విద్యాభిమానులు కోరుతున్నారు. సర్కారు బడులను ఉపాధ్యాయుల కొరత వేధిస్తుంది. అలాగే చాలా చోట్ల కనీసం మౌలిక సదుపాయాలు కూడా లేకపోవడంతో విద్య కుంటుపడుతుంది. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో సరైన విద్య అందడం లేదు. మరోవైపు తమ పిల్లలకు మంచి విద్య అందాలనే ఉద్దేశంతో తల్లిదండ్రులు అప్పులు చేసైనా సరే ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాలలకు పంపిస్తున్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గిపోయి మూతపడుతున్నాయి.ప్రతీ ప్రాథమిక పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు, మౌలిక సదుపాయాలు ఉంటే తల్లిదండ్రులు తమ పిల్లలను అందుబాటులో ఉండే బడికే పంపించడానికి ఆసక్తి చూపిస్తారు. కానీ చాలా చోట్ల ఏకోపాధ్యాయులు ఉన్న పరిస్థితుల్లో ఉపాధ్యాయుడు సెలవు పెట్టినా, మీటింగ్లకు వెళ్లినా ఆ పూట బడికి సెలవే... దీనికి తోడు కనీసం చాక్ పీసులు కూడా సరఫరా చేయడం లేదు. తాగునీటి సౌకర్యం లేకపోవడం, మూత్రశాలలు, మరుగుదొడ్ల నిర్వహణ అధ్వాన్నంగా ఉండడంతో తల్లిదండ్రులు తమ పిల్లలను సర్కారు బడుల్లోంచి ప్రైవేటు స్కూళ్లకు మారుస్తున్నారు. ఫలితంగా సర్కారు పాఠశాలలు మూతబడుతున్నాయి. ఇప్పటికే జిల్లాలో 160 పాఠశాలలు మూతబడినాయి. విద్యాశాఖ లెక్కల ప్రకారం జిల్లాలో అన్ని మేనేజ్మెంట్ల ద్వారా నిర్వహించబడుతున్న పాఠశాలల, యుపిఎస్, హై స్కూల్స్, మోడల్ స్కూల్స్, ఐటీడీఏ, ప్రైవేట్ పాఠశాలలు కలిపి 1219 ఉన్నాయి. అయితే విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండి ఏడాదికి కొన్ని పాఠశాలలు మూతపడుతున్నాయి. జిల్లాలో గత పది ఏళ్లలో 160పాఠశాలలు మూతపడ్డాయి. వీటిలో తొర్రూ



రు డివిజన్లో 69 పాఠశాలలు ఉండగా, మహబూబాబాద్ డివిజన్లో 91 పాఠశాలలు ఉన్నాయి. తొర్రూరు మండలంలోని కిష్టాపురం, పోలేపల్లి శివారు చంద్రు తండా, వెంకటాపురం ఎస్సీ కాలనీ, దుబ్బ తండా, భూక్యా తాండ ప్రాథమిక పాఠశాలలో ఎన్రోల్మెంట్ లేక మూతపడినాయి. అలాగే దంతాలపల్లి మండలంలో జాలుబావుల, లక్ష్మీపురం, మర్రికుంటతండా, తూర్పుతండా, వేములపల్లి తండా పాఠశాలలు, చిన్నగూడూరు మండలంలో 9 పాఠశాలలు, మరిపెడ మండలంలో 35 పాఠశాలలు, నర్సింలపేట మండలంలో 7, నెల్లికుదురు మండలంలో 4, పెద్దవంగర మండలంలో 4 ప్రాథమిక పాఠశాలలు మూతపడినాయి.

పూర్వ వైభవం వచ్చేనా..?

ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు లేకపోవడం మూలంగానే విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల వైపు చూస్తున్నారు. పాఠశాలలో కనీస సౌకర్యాలు అయిన తాగునీరు, టాయిలెట్స్ కల్పించాల్సిన అవసరం ఉంది. అలాగే వాటి నిర్వహణకు నిధులతో పటు సిబ్బందిని నియమించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించడంతోపాటు సరిపడ ఉపాధ్యాయులు, సిబ్బందిని నియమిస్తే పూర్వ వైభవం వచ్చే అవకాశాలు ఉన్నాయి.

డిప్యూటేషన్‌కు ససేమిరా..?

జిల్లాలో చాలా స్కూళ్లలో టీచర్లు ఉన్నచోట విద్యార్థులు లేరు. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న చోట ఉపాధ్యాయుల కొరత ఉంది. అయితే విద్యార్థులు లేని స్కూల్లో పనిచేసే ఉపాధ్యాయులను సమీప గ్రామాల్లోని స్కూళ్లకు డిప్యూటేషన్‌పై వెళ్లాలని విద్యాశాఖ ఆదేశాలు ఇచ్చినా కొందరు ఉపాధ్యాయులు ససేమిరా అంటున్నట్లు సమాచారం. విద్యార్థులు లేకన్నా అక్కడే సార్లు గడుపుతున్నారు తప్ప డిప్యూటేషన్ పై వెళ్లడానికి అంగీకరించడం లేదని తెలుస్తుంది.

ఏలాంటి ఉత్తర్వులు అందలేదు : రామారావు, డీఈవో

ప్రభుత్వపరంగా ఏలాంటి ఉత్తర్వులు రాలేదు. విద్యా సంవత్సరం చివరలో ఉంది. పరీక్షల సమయం కాబట్టి బిజీగా ఉన్నాము. బహుశా వచ్చే విద్యా సంవత్సరం నుండి అమలు కావచ్చు. ప్రస్తుతం జిల్లాలో 160 పాఠశాలలో మూతపడి ఉన్నాయి. తదుపరి ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు చేపడతాం.

ముఖ్యమంత్రి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం : ఏ.మురళీకృష్ణ, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు



ప్రతీ గ్రామ పంచాయతీ పరిధిలో ప్రభుత్వ పాఠశాల ఉండాలన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. దీనివలన చదువుకు దూరమైన విద్యార్థులకు ప్రభుత్వ విద్య అందుబాటులోకి వస్తుంది. ముఖ్యమంత్రి ఆదేశాలు అమలు చేసే విధంగా విద్యాశాఖ ప్రయత్నం చేయాలి.

నాణ్యమైన విద్య అందించాలి : మధు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు



బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 16 వేల పాఠశాలలు రాష్ట్రవ్యాప్తంగా మూతపడ్డాయి. ప్రతీ గ్రామపంచాయతీలో ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ ఆలోచనతో పేద విద్యార్థులకు విద్య అందుబాటులోకి వస్తుంది.పాఠశాలలు ఏర్పాటు చేసి, మౌలిక వసతులు కల్పించాలి. ఈ పాఠశాలలో క్రీడా స్థలాలు ఉండేలా చూడాలి. నిరంతరం జిల్లా అధికారుల పర్యవేక్షణ జరగాలి.అప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది.

ప్రజావాణి దరఖాస్తులు స్వీకరణ



నవతెలంగాణ-మహబూబాబాద్

సోమవారం ఐడిఓసిలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) లెనిన్ వత్సవ్‌తో కలిసి ప్రజావాణిలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా డోర్నకల్ పట్టణానికి చెందిన మాదా లావణ్య పట్టణ శివారు బంకట్ సింగ్ తండా, టంకుతండా నందు గల వ్యవసాయ భూమికి సీతారామ ప్రాజెక్టు కింద భూమి తీసుకోగా అందుకు నష్ట పరిహారం చెల్లించారని, కానీ అట్టి భూమి నివాస గృహాలకు దగ్గరలో ఉన్నందున వ్యవసాయ భూమిని నాలా చేసి ఉన్నానని కావున అట్టి నా నష్ట పోయిన భూమికి గజాల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కోరారు. కేసముద్రం మండలం కోరుకొండపల్లి, మహమూద్‌పట్నం గ్రామాలకు చెందిన రైతులు వారసత్వంగా సంక్రమించిన తమ భూముల నుండి నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హై వే వెళుతున్నందున అట్టి భూమికి ప్రభుత్వం వారు ఇచ్చే నష్ట పరిహారం తక్కువగా చెల్లిస్తున్నారని తగిన నష్ట పరిహారాన్ని ఇప్పించి భూమి కోల్పోయిన మాకు అంతే భూమిని వేరే చోట ఇప్పించి న్యాయం చేయాలని కోరారు. తొర్రూరు మండలం హరిపిరాల గ్రామం భీము తండాకు చెందిన జాటోత్ గోపాల్ తన అన్న అతని కొడుకులు కలిసి తన భూమిలోని హద్దు రాళ్లను తీసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని సమస్య పరిష్కరించి తగు న్యాయం చేయాలని కోరారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణిలో (82) దరఖాస్తులను వివిధ శాఖల అధికారులకు పరిష్కారానికి ఆదేశించారు. ఈ ప్రజావాణిలో జెడ్పీ సీఈఓ రమాదేవి, డిఆర్‌డిఏ పిడి సన్యాసయ్య అధికారులు, తహసీల్దార్‌లు, ప్రజలు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని అయోధ్యపురం, తీగల వేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని, తీగలవేణి జెడ్పిపిఎస్ పాఠశాలలో ఆకస్మికంగా కలెక్టర్ తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ బాధ్యతలు చేపట్టిన మొదటిసారి గూడూరు మండలానికి రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. మొదట అయోధ్యపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గర్భిణీ స్త్రీలు ఎంతమంది వ్యాక్సిన్ వివరాలను కంప్యూటర్లో క్షుణ్ణంగా పరిశీలించారు. పలు రికార్డులను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనీ మెడిసిన్ స్టోర్ రూమ్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సబ్ సెంటర్ల నిర్వహణ గురించిఆరాతీశారు. తదుపరి తీగలలేని గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు.ఆపరేషన్ థియేటర్ జనరల్ వార్డును పరిశీలించారు. వైద్య సిబ్బంది విధుల్లో అలసత్వం వహించవద్దని సూచించారు. గూడూరు మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ను తనిఖీ చేశారు. వైద్య సిబ్బంది వైద్యులు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లోని పలు విభాగాలను వార్డులను పరిశీలించారు. ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు అంతకు ముందు తీగలలేని గ్రామంలో తీగలవేణి జడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులతో సమావేశం అయ్యారు. సబ్జెక్టుల వారీగా ఫలితాలను సమీక్షిస్తూ గణిత ఉపాధ్యాయులు లేని కారణంగా విద్యార్థులు ఆయా సబ్జెక్టులలో రాణించలేకపోతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే గణిత ఉపాధ్యాయులను వచ్చే చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట జిల్లా వైద్యశాఖ అధికారి ఏ.అంబరీశ, గూడూరు తహసిల్దార్అశోక్ కుమార్, ఎంపీడీవో రోజారాణి, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యులు యమునా, రాంబాబు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపర్డెంట్ డాక్టర్ వీరన్నలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సీహెచ్‌సీ హాస్పిటల్‌ను తనిఖీ చేసిన కాయ కల్ప బృందం



నవతెలంగాణ-గార్ల

జిల్లా వైద్య శాఖ అధికారుల ఆదేశాల మేరకు కాయకల్ప పీర్ అసెస్మెంట్‌లో భాగంగా స్థానిక సిహెచ్‌సి హాస్పిటల్‌ను సోమవారం ఆ బృంద సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా కాయకల్ప చికిత్స సభ్యులు హాస్పటల్ పరిసరాలు, ఆపరేషన్ థియేటర్, కాన్పుల గది, ఎమర్జెన్సీ వార్డ్, మిని సర్జరీ, ఇంజెక్షన్, ఓపి గదులను, ఆక్సిజన్ ప్లాంట్, మరుగుదొడ్లను, ఆస్పత్రిలో రికార్డులను పరిశీలించి వైద్యులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. హాస్పిటల్ సందర్శనకు వచ్చిన బృందం సభ్యులను హాస్పిటల్ సూపరింటెండెంట్ రమేష్ అధ్వర్యంలో శాలువతో ఘనంగా సత్కరించారు. తనిఖీ చేసిన వారిలో బృందం సభ్యులు భానుప్రకాష్, చంద్రశేఖర్, జిల్లా డిసిహెచ్ ఎస్.వెంకటరాం, శేఖర్, సత్యనారాయణ హన్మంతరావు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య, భోజనం అందించాలి : ప్రభుత్వ విప్



నవతెలంగాణ-మరిపెడ


ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మంచి భోజనం అందించాలని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్ అన్నారు. సోమవారం మరిపెడ పట్టణ కేంద్రంలో స్థానిక సీతారాంపురం ఉన్నత పాఠశాలలో ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి వసతులను పరిశీలించారు. పాఠశాలకు మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా 60 లక్షల రూపాయలు నిధులు మంజూరైనప్పటికీ కొన్ని పనులు పూర్తి స్థాయిలో ఎందుకు జరగలేదని ఉపాధ్యాయులను తెలుసుకున్నారు. మరుగుదొడ్లు, శుభ్రంగా ఉంచాలని, పిల్లలకవసరమైన బాత్రూం నిర్మించుకోవాలని సూచించారు. మధ్యాహ్నం భోజనం వండుతున్న వంట చేస్తున్న వారి వద్దకు వెళ్లి వంటకాలను పరిశీలించారు. పేద విద్యార్థులు వస్తున్న నేపథ్యంలో వారందరికీ కడుపునిండా, రుచికరమైన భోజనం పెట్టాలన్నారు. డిజిటల్ క్లాసులు ఆయన పరిశీలించారు. అనంతరం పిఆర్‌టియు యూనియన్ క్యాలెండర్ డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తాజుద్దీన్, పాఠశాల హెచ్ఎం రామచంద్రు, రామ్మోహన్, శ్రీనివాసు, పిఆర్టీయు నాయకులు రమేష్ రెడ్డి, లింగాల మహేష్ గౌడ్, తదితర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులకే ఇవ్వాలని వినతి



నవతెలంగాణ-మరిపెడ

మండలంలోని ఎల్లంపేట గ్రామంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అసంపూర్తిగా ఉన్నాయని వాటిని వెంటనే పూర్తిచేసి అర్హులైన నిరుపేదలకు కేటాయించాలని ఎల్లంపేట గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మరిపెడ మండల కేంద్రంలోని కార్యాలయంలో తహసీల్దార్ సైదులుకు వినతి పత్రాన్ని అందజేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేటాయించిన డబల్ బెడ్ రూమ్ నిర్మాణం అవినీతిమయంగా మారిందని, ఒక్కొక్క లబ్దారుల నుండి 85 వేల రూపాయలు నగదు వసూలు చేశారని కాంగ్రెస్ నాయకులు కొండం దశరథ ఆరోపించారు. కట్టిన ఇల్లు కూడా సక్రమంగా లేవని ఎప్పుడు కూలిపోతున్నాయో తెలియదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ఎల్లంపేటలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సందర్శించాలని అధికారులను కోరారు. ప్రభుత్వం పేదల కోసం కేటాయించిన ఇళ్లను బీఆర్ఎస్ నాయకులు వ్యాపారంగా మలుచుకున్నారని విమర్శించారు. ఎల్లంపేటలో జరిగిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల అవినీతిపై విచారణ జరిపించాలని కోరుతూ కలెక్టర్‌ను కోరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లంపేట గ్రామస్తులు వంశీకృష్ణ, వీరభద్రం, మనోజ్, వెంకన్న, మధు, అనిల్, పుల్లయ్య, తదితరులు ఉన్నారు.



పెండింగ్ వేతనాలను విడుదల చేయాలి

- పాడియా బీకు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మహబూబాబాద్ జిల్లాలో వివిధ గ్రామపంచాయతీలలో పని చేస్తున్న సిబ్బంది పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రగతి శీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పాడియా బీకు అన్నారు. సోమవారం మండలంలోని హరిపిరాల, మాటేడు, వెంకటాపురం, చర్లపాలెం తదితర గ్రామాలలో రాష్ట్ర ప్రథమ మహాసభ పోస్టర్స్‌ను విడుదల చేశారు. అనంతరం బీకు మాట్లాడారు. గత ప్రభుత్వం రకరకాల కారణాలతో 5 నెలల నుండి 8 నెలలు సిబ్బంది వేతనాలను ఇవ్వలేదని, వారికి వెంటనే ఇవ్వాలని లేదంటే ఆందోళన చేస్తామని ఆయన తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి, ఇఎస్ఐ, పిఎఫ్ సౌకర్యంతో పాటు జీవో నెంబర్ 60 వర్తింపచేయాలన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి రాష్ట్ర ప్రథమ మహాసభలు ఈనెల 28 లో వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నామన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పట్టించుకోలేదేని, నేటి ప్రభుత్వం వాటిని పరిష్కరించాలన్నారు. గ్రామాలలో పెరిగిన జనాభాకు అనుగుణంగా సిబ్బంది సంఖ్యను పెంచాలని, మల్టీపర్పస్ వర్కర్ రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండలాధ్యక్షులు గుండాల సోమనర్సయ్య, లింగమూర్తి, వెంకన్న, ముక్తిలింగం, యాకన్న, శీను, యాకయ్య, వెంకన్న, వెంకటమ్మ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవతెలంగాణ-గార్ల

ప్రమాదవశాత్తు జారిపడి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన విషాద సంఘటన మండలంలో చోటు చేసుకుంది. హెడ్ కానిస్టేబుల్ బిక్షం తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పుల్లూరు గ్రామానికి చెందిన చిలుకూరి చంద్రయ్య(41) అనే వ్యక్తి ఈ నెల 1 న పుల్లూరు సమీపంలోని గేట్ కుంట మోరి వద్ద ప్రమాదవశాత్తు జారిపడి తీవ్ర గాయాలు కాగా కుటుంబ సభ్యులు ఖమ్మంలోని ప్రయివేటు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించినట్లు తెలిపారు. మృతుడి కుమారుడు చిలుకూరి రామ్ చరణ్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ బిక్షం తెలిపారు.



SUMMONS TO THE DEFENDANTS 5 TO 8

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT JANGAON
O.S.NO.39 OF 2016

Between :-
Soma Venkanna @Venkateshwarlu ...Plaintiff
AND
Enuguthala @ Enukathala Somaiah @ Somanatham & Others ...Defendants

To
Defendant NO.5: Chiluveru Shoba, W/o. Suresh, aged : 50 years, Occ: Household, R/o. H.No.39-67/1, Guburgutta, Sanjay Ghandi Nagar, Jagadgirigutta, Ranga Reddy District.
Defendant No.6: Rajarapu Aruna, W/o. Ganesh, Aged : 46 years, Occ: Household, R/o. H.No.P972-2-27, Kummariwada, Ursu, Warangal.
Defendant No.7: Segum Anitha, W/o. Srinivas, Aged : 44 years, Occ: Household, R/o. Aripirala Village, Thorrur Mandal, Mahabubabad District.
Defendant No.8 : Oruganti Revathi, W/o. Raghu, Aged : 40 years, Occ : Household, R/o. H.No. 17-11-58, KUmmariwada, Ursu, Warangal.

Please take notice that the above named plaintiff filed a suit for specific performance of contract against Enuguthala @ Enukathala Somaiah @ Somanadham and others. Since Enuguthala @ Enukathala Somaiah @ Somanadham died, you were brought on record his legal representatives. The summons issued to you through court, and Regd. post were returned un-served as you are not residing in the given address.

Thus you are here by summoned to attend the above said court either in person or through an advocate on 30-01-2-2024 at 10.30 A.M. to answer the said suit, failing which, the matter will be decided in your absence.

// BY ORDER OF COURT //
M. JAN REDDY
ADVOCATE
Jangaon
Date:22-1-2024 CELL:9849585196

దేశాభివృద్ధి గణిత జ్ఞానం పైనే ఆధారపడి ఉంటుంది

- మండల నోడల్ ఆఫీసర్ మహంకాళి బుచ్చయ్య



నవతెలంగాణ-తొర్రూరు

జీవితంలో గణితం ఎంతో ఉపయోగకరమైనదని, రోజువారి పనిచేసే శ్రామికుని నుండి దేశ అభివృద్ధికి ప్రణాళికలు వేసే ఆర్థిక మంత్రి వరకు గణితంను ఉపయోగించు కోవాల్సిందేనని తొరూరు మండల నోడల్ అధికారి మహంకాళి బుచ్చయ్య అన్నారు. సోమవారం స్థానిక ఆర్యభట్ట హైస్కూల్ యందు జిల్లాస్థాయి గణిత టాలెంట్ టెస్ట్ జిల్లా శాఖ అధ్యక్షులు సోమయ్య అధ్యక్షతన తెలంగాణ గణిత ఫోరం మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. మొదటగా గణిత శాస్త్రవేత్త రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రాన్ని జెడ్పీహెచ్ఎస్ పొగళ్లపల్లి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్ విష్ణువర్ధన్‌రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు మీడియంలో 33 మంది ఇంగ్లీష్ మీడియంలో 62 మంది మొత్తంగా 95 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మహంకాళి బుచ్చయ్య మాట్లాడుతూ మానవుని జీవితం గణితంతోనే ముడిపడి ఉన్నదని, అట్టి గణితాన్ని విద్యార్థులందరూ శ్రద్ధగా ఆసక్తితో నేర్చుకోవాలని, గణితంలో రాణించిన వారే జీవితంలో స్థిరపడగలరన్నారు.అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన తెలుగు మీడియం విద్యార్థులుప్రథమ స్థానం కే.సాత్విక్ జెడ్పీహెచ్ఎస్ చిన్నగూడూరు, ద్వితీయస్థానం కే.అనూష జెడ్పీహెచ్ఎస్ ఆలేరు, తృతీయ స్థానం బి.సాధన జెడ్పీహెచ్ఎస్ పుల్లూరు గెలుపొందగా ఇంగ్లీష్ మీడియంలో ప్రథమ స్థానం పి.కౌశల్, జడ్‌పిహెచ్ఎస్ కంబాలపల్లి, ద్వితీయ స్థానంఏ.సజని జెడ్పీహెచ్ఎస్ కంబాలపల్లి, తృతీయ స్థానం కే.ఉదయ్‌కుమార్ జెడ్పీహెచ్ఎస్ ఆలేరు గెలుచుకున్నారు. ప్రత్యేక కేటగిరీలో ప్రథమ స్థానం పీ.కిర్తన టిఎస్ఎమ్ఎస్ మహబూబాబాద్, ద్వితీయ స్థానం పి.సాయి వెంకట్, టీఎస్ఎ ఎమ్మెస్ మరిపెడ, తృతీయ స్థానం వి.లక్ష్మి టిఎస్ఎంఎస్ మహబూబాబాద్ దక్కించుకున్నారు. రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రామ సహాయం శ్రీధర్ రెడ్డిని, జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు బండారు నరేందర్, సిహెచ్ ప్రభాకర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్ద వంగర మండల నోడల్ అధికారి బుధరపు శ్రీనివాస్, టిఎంఎఫ్ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి తాడూరి మాధవాచారి, కోశాధికారి ఆర్ శ్రీధర్ రెడ్డి, గౌరీ శంకర్, బిజ్జాల అనిల్, వివిధ మండలాల అధ్యక్షులు కోడెం రామస్వామి, తండ సదానందం, కే.అనిల్ రెడ్డి, గంగిశెట్టి రమేష్, జై.పురుషోత్తం గౌడ్, మడ్డి లింగమూర్తి,గుంటి శ్రీనివాస్, నట్టే రవి, కోడూరు శ్రీనివాస్, బి.రమేష్, కే.దత్త ప్రసాద్, బి.శ్రీనివాస్ రెడ్డి, ఎస్కే సలీం, బి.కిషన్, వెంకట కరుణాకర్ రెడ్డి, ఆర్.యాదగిరి, అల్లి సతీష్ రెడ్డి, కే.జయప్రకాష్, లక్ష్మయ్య, పల్లవి, ఇందిరా, సుగుణ, రమేష్ పాల్గొన్నారు.

నేడు తొర్రూరు మున్సిపల్ సాధారణ సమావేశం

- మున్సిపల్ కమిషనర్ పి.సరస్వతి

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మున్సిపాలిటీ సాధారణ సమావేశం ఈ నెల 23 మంగళవారం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ సరస్వతి తెలిపారు. ఈ సాధారణ సమావేశం చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అధ్యక్షతన జరుగుతుందని, ఈ సమావేశంలో ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎక్స్ అఫీషియో సభ్యులు, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, మహబూబాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్, వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్లు, కో ఆప్షన్ సభ్యులు, కౌన్సిలర్లు పాల్గొంటారని ఆమె తెలిపారు. ఈ సమావేశానికి వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొనాలని కోరారు.

దాడి చేసి గాయపర్చిన కేసులో జైలుశిక్ష, జరిమానా

- తొర్రూరు సివిల్ కోర్టు జడ్జి మట్ట సరిత

నవతెలంగాణ-మరిపెడ

చిన్నగూడూరు మండలంలోని జయ్యారం గ్రామానికి చెందిన దాడి చేసి గాయపరిచిన కేసులో 7గురుకి ఏడాది పాటు జైలు శిక్ష, 11వేల రూపాయలు జరిమానా విధించినట్లు తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత తీర్పునిచ్చారు. మరిపెడ ఎస్సై ఎస్.కె తహెర్ బాబా తెలిపిన వివరాల ప్రకారం 2015లో జయ్యారం జెడ్పిఎస్ఎస్ స్కూల్‌లో మధ్యాన్న భోజనం వంట చేసే విషయంలో మహిళా సంఘం గ్రూప్‌ల మధ్య గొడవ జరుగగా, జయ్యారం గ్రామానికి చెందిన బోయిన మనెమ్మ 2015లో మరిపెడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసారు. అప్పటి ఎస్సై వై.కృష్ణ కుమార్ కోర్ట్‌లో చార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్ట్‌లో సాక్ష్యాదారాలను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ డీ.గణేష్ ఆనంద్ వాదించారు. కేసు పరిశీలించిన జడ్జి మట్ట సరిత ఈ కేసులో ముద్దాయిలుగా ఉన్న వారిపై చర్యలు తీసుకున్నారు. నాన్నం నర్సమ్మ అప్పనబోయిన పాపమ్మ, అప్పనాబోయిన మధనమ్మ, మంకెన సయిదమ్మ దుండిగల భద్రయ్య గంగరబోయిన పుల్లమ్మ, అందెం ఉప్పల్ రెడ్డికి ఏడాది జైలు శిక్ష జరిమానా విధిస్తూ తీర్పు నిచ్చారు. కోర్ట్ కానిస్టేబుల్ రామ్ నారాయణను తొర్రూరు డీఎస్పీ వెంకటేశ్వర బాబు, సీఐ రాజు, ఎస్ఐ త హేర్ బాబా అభినందించారు.




ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని హరిపిరాల హైస్కూల్‌లో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఓగా అఖిల, హెచ్ఎంగా నిక్షిత, తదితర విద్యార్థులు ఒక్క రోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు చక్కగా పాఠాలు బోధించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి లక్ష్యాలలో ఏర్పరచుకొని కష్టపడి చదవాలని, పాఠశాలకు కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవి, సుధాకరా చారి, మధుకర్, రాజేశ్వర్, కుమార్, సంపత్ కుమార్, శంకర్, చంద్ర ప్రకాష్, సంపత్, మహేందర్, శ్రీనివాసులు, రవి, విజయలక్ష్మి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

సాగు నీరందించాలని ఎమ్మెల్యేను కలిసిన రైతులు



నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని మునిగలవీడు గ్రామంలోని మామిడికుంట, నడిమి చెరువులకు ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీళ్ల తీసుకువచ్చి చెరువులను నీటిని నింపి రైతు సమస్యలను పరిష్కరించాలని మహబూబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్‌ను కలసిన మునిగలవీడు గ్రామ రైతులు తుపాతురి రాజు ఉగ్గా దేవేందర్ తుపాతురి సతీష్ బొట్టే మురళి బొట్టే బుచ్చయ్య తుప్పతూరి వెంకన్నలు కోరినట్లు తెలిపారు. సోమవారం గ్రామానికి చెందిన రైతులు ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ క్యాంపు కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండాకాలం దృష్ట్యా నీటి ఎద్దడి ఎదురయ్యే అవకాశం ఉంది కావున దీనిని పరిగణలోకి తీసుకుని రెండు చెరువులను నీటితో నింపి రైతులను ఆదుకోవాలని తెలిపారు. ఈ రెండు చెరువులను ఎస్సారెస్పీ కాల్వ ద్వారా నీటి తీసుకువచ్చి నింపినట్లైతే గ్రామ రైతులు అభివృద్ధి చెందుతారన్నారు. ఎన్నో ఎకరాలు సాగులోకి వస్తాయని, పేద ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. వెంటనే ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ స్పందించి సంబంధిత అధికారితో ఫోన్లో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని చెప్పినట్లు తెలిపారు. దీంతో రైతులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కిషన్



నవతెలంగాణ-బయ్యారం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య సలహాదారుడుగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని సోమవారం కాంగ్రెస్ పార్టీ మాజీ టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ, మాజీ ఎంపీపీ గుగులోత్ కిషన్ నాయక్ కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

వనదేవతలను దర్శించుకున్న ప్రముఖులు





నవతెలంగాణ- తాడ్వాయి

మండలంలోని మేడారంలో వనదేవతలను సోమవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వరంగల్ జిల్లా జెడ్జి సంధ్య, స్థానిక తాసిల్దార్ తోట రవీందర్, ఎండోమెంట్ ఈవో రాజేంద్రం, కన్నెపెల్లి సారులమ్మ పూజారులు కాక కిరణ్, సమ్మక్క ప్రధాన పూజారులు సిద్ధబోయిన స్వామి, వసంతరావు సకుటుంబ, బంధుమిత్రులతో కలిసి వనదేవతలను దర్శించుకున్నారు. పూజారులు ఎండోమెంట్ అధికారులు ఆలయ సంప్రదాయాల ప్రకారం ఘనంగా స్వాగతం పలికారు. సమ్మక్క- సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుకు ప్రత్యేక మొక్కులు చెల్లించారు. అనంతరం మేడారం అటవీ ప్రాంతంలోని కంక వనంలో విందు భోజనాలకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో పూజారులు సిద్ధబోయిన రానా రమేష్, మునీందర్, కొక్కెర రమేష్, పూర్ణచందర్, జనార్దన్, అభ్యుదయ సంఘం అధ్యక్షుడు అధ్యక్షుడు సిద్ధబోయిన బోజారావు, ఎండోమెంట్ అధికారులు క్రాంతి, జగదీశ్వర్, మధు, బాలకష్ణ, రాజేశ్వరరావు, కొప్పుల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

5

జయశంకర్ ములుగు - భూపాలపల్లి

మంగళవారం | జనవరి 23, 2024 | www.navatelangana.com



సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి నూతన కలెక్టర్ కార్యాలయంలోని మీటింగ్ చాంబర్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 28 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్ సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు.



ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి శ్రీజ

నవతెలంగాణ - ములుగు

జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి శ్రీజ సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కారం చూపాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ రోజు ప్రజావాణిలో మొత్తం 14 దరఖాస్తులు రాగా, అందులో 06 రెవెన్యూ, 08 ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయి. జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధితశాఖ అధికారులకు సిఫారసు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి శ్రీజ మాట్లాడుతూ... ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య, డీఐఓ అప్పలనాయుడు, డీఈ ఎలక్ట్రిసిటీ నాగేశ్వరరావు, చీఫ్ ప్లానింగ్ అధికారి ప్రకాష్, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, డీఎస్ఓ అధికారి సర్దార్ సింగ్, డీఆర్‌డీఓ నాగ పద్మజ, మత్స్యశాఖ అధికారి శ్రీపతి, జిల్లా వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం చేయాలి

- జిల్లా ఎస్పి కిరణ్ ఖరే



నవతెలంగాణ-భూపాలపల్లి

సమస్యల పరిష్కారం కోసం పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం జరిగేలా సమర్థవంతంగా పనిచేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశించారు. సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమం లో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ మండలాల నుంచి వచ్చిన 12మంది బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. బాధితుల సమస్యలపై విచారణ జరిపి, తగు చర్యలు తీసుకుని నివేదిక అందజేయాలని ఆదేశించారు. అలాగే ప్రజలు పోలీసులకు శాంతిభద్రతలను కాపాడడంలో సహకరించాలని కోరారు.

తూకంలో మోసం చేస్తే కఠిన చర్యలు

- జిల్లా తూనికల కొలతల అధికారి శ్రీలత



నవతెలంగాణ-గణపురం

తూకంలో మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తూనికల కొలతల జిల్లా అధికారిని శ్రీలత అన్నారు, సోమవారం మండల కేంద్రంలో అంగడి సంతను పరిశీలించి వినియోగదారులు కొనుగోలు చేస్తున్న కూరగాయలు తదితర వస్తువులను ఆమె పరిశీలించి తూకంలో మోసం చేయొద్దని అన్నారు. ప్రతి ఒక్క వ్యాపారి కాంట బాట్లకు తప్పకుండా ముద్ర వేసుకోవాలన్నారు. బాట్ల కు ముద్ర వేసుకోకుంటే కేసులు నమోదు చేస్తామన్నారు. వినియోగదారుడు ఎంతో నమ్మకంతో కొనుగోలు చేస్తే వారి నుండి తక్కువ తూకం బాట్లు పెట్టడం సరికాదని అన్నారు. కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలి'



నవతెలంగాణ-వెంకటాపురం

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇస్తానన్న ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావ్ అన్నారు. స్థానిక రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ... ఎమ్మెల్యే గెలిచిన తర్వాత మండలంలో తొలి సారిగా ఆయన పర్యటించారు. మడంలంలో ఎదిర నుండి మండల కేంద్రం వరకు రహదారి మరమ్మత్తులు చేయాలని అన్నారు. మండలంలో తాగు నీరు, సాగు నీరరు, వైద్యం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో జూనియర్ కళశాల ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. మండలంలో త్రీ ఫెస్ విద్యుత్ సౌకర్యం లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎదిర, సూరవీరు గ్రామాల్లో చెక్ డ్యామ్ల నిర్మాణం కోసం కృషి చేస్తామని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన దళిత బందు పథకం' నిధులు తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సీనియర్ నాయకులు గోడవర్తి నరసింహమూర్తి, మండల అధ్యక్ష కార్యదర్శులు గంప రాంబాబు ,మురళి, దర్రా దామోదర్, నాగేశ్వరరావు అచ్చ, చిడెం రవికుమార్, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్య శిబిరాల ఏర్పాటుకు స్థలాల పరిశీలన

- మలుగు డీఎంహెచ్ఓ అల్లెం అప్పయ్య



నవతెలంగాణ - ములుగు

మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర-2024 సమీపిస్తుండడం.. సందర్శకుల రద్దీ ఎక్కువ అవుతుండడంతో ముందస్తుగా వైద్య శిబిరాల ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈక్రమంలో సోమవారం జాతర పరిసర ప్రాంతంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు కోసం స్థలాలను డీఎంహెచ్ఓ అల్లెం అప్పయ్య తన కార్యాలయ సిబ్బందితో కలిసి పరిశీలించారు. గత మూడు జాతరలను దృష్టిలో పెట్టుకుని ఇబ్బందులు కల్గకుండా చూడాలని సూచించారు బ్రిడ్జి తోరణం వద్ద అనంతరెడ్డి సహకరిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ జాతరలో కూడా స్థలాన్ని ఇవ్వాలని కోరారు. మెడికల్ క్యాంపు కోసం కేటాయించిన స్థలాలను ఎవరు కూడా ఆక్రమించొద్దని అన్నారు. ఈ క్యాంపులు సందర్శకుల అత్యవసర సేవల నిమిత్తం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. దీనికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అత్యవసర సేవల నిమిత్తం మందులు నిల్వ ఉంచుకోవాలని ఫార్మసీ సూపర్వైజర్‌కు ఆదేశించారు. అత్యవసర వైద్యం అవసరమున్న వారిని సమీప ఆస్పత్రులకు చికిత్స నిమిత్తం తరలిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపరింటెండెంట్ విజయభాస్కర్, ముబ్బసిర్ మహమ్మద్, డీపీఎంఓ సంజీవరావు, హెచ్ఈఓ సమ్మయ్య, హెల్త్ అసిస్టెంట్ తిరుపతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-రేగొండ

భూపాలపల్లి నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. సోమవారం మండలంలోని కొడవటంచ ఆలయ ఆవరణ లోని ఫంక్షన్ హాల్‌లో రేగొండ గోరుకొత్తపల్లి ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం పార్టీ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య అధ్యక్షతన జరిగింది. ఎమ్మెల్యే గండ్ర హాజరై మాట్లాడుతూ... మండలంలోని వివిధ గ్రామాల్లో పెండింగ్‌సమస్యలపై ప్రజలతో చర్చించి తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. సమస్యల పరిష్కారం జరిగేలా, అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలని అన్నారు. ఎన్నికలు ఏవైనా సరే, గెలుపు దిశగా కార్యకర్తలు పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలు సమిష్టిగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ పథకాలను గడపగడపకు వివరించాలని తెలిపారు. ఈ సమావేశంలో డీసీసీ ప్రెసిడెంట్ అయిత ప్రకాష్‌రెడ్డి, టీపీసీసీ ప్రెసిడెంట్ చల్లూరి మధు, జిల్లా నాయకులు ఎస్ఎస్ఆర్ సంపత్‌రావు, అప్పం కిషన్, సీనియర్ నాయకులు గూటోజు కిష్టయ్య, సూరం వీరేందర్, ఎంపీపీ పున్నం లక్ష్మీ-రవి సూరం వీరేందర్, లీగల్ సెల్ జిల్లా నాయకులు బొట్ల తామస్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, అన్ని గ్రామాల అధ్యక్షులు, గ్రామ కమిటీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

బాలికలకు సమాన అవకాశాలు కల్పించాలి

- మిషన్ శక్తి ఇన్‌చార్జి కో-ఆర్డినేటర్ అనూష
- బాలల సంరక్షణ అధికారి రాజ కొమురయ్య



నవతెలంగాణ-మహాదేవపూర్

బాలికలకు సమాన అవకాశాలు కల్పించాలని మిషన్ శక్తి ఇన్‌చార్జి కో-ఆర్డినేటర్ అనూష, బాలల సంరక్షణ అధికారి రాజ కొమురయ్య అన్నారు. ఈ నెల 24న జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సంక్షేమ అధికారి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మహాదేవపూర్ మండలంలోని జిల్లా మహిళ సాధికారిక కేంద్రం పరిధి అంబటిపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో, పలిమెల కేజీబీవీలో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అనూష మాట్లాడుతూ... బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలపై ప్రజలకు అవగాహనను పెంపొందించాలాన్నరు. బాలికల హక్కులను, నాణ్యమైన విద్య, వైద్యం, పోషకాహారాన్ని అందించాలన్నారు. బాల్య వివాహాలు, బలవంతపు వెట్టి చాకిరి వంటి సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడే పటిష్టమైన యంత్రాంగంగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమ ఉద్దేశమన్నారు. బాల్యవివాహాలు నేరమని అనానరు. అనంతరం రాజకొమురయ్య మాట్లాడారు. బాలలనే అభివద్ధి పథంలో నడిపిస్తేనే సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీయూ కౌన్సిలర్ శైలజ, మిషన్ శక్తి జెండర్ స్పెషలిస్ట్ బి మమత, అకౌంటెంట్ సురేష్, జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం వెంకట రాజం, కేజీబీవీ ఇన్‌చార్జి ఎస్ఓ కనకలక్ష్మి, కేజీబీవీ, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సర్పంచ్‌గా శ్రీపతిబాపుకు జాతీయ అవార్డు



నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ సర్పంచ్ శ్రీపతిబాపునకు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అవార్డు లభించింది. జనవరి 21 తేదీన హైదరాబాద్ లోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో బీఎస్ఏ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా నల్లా రాధాకష్ణ మాట్లాడుతూ... జాతీయ సాహిత్య అకాడమీ వారు ఏటా వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న ప్రముఖులకు ఈ అవార్డు అందజేస్తున్నట్లు తెలిపారు. బహుజన సాహిత్య అకాడమీ సర్పంచ్ శ్రీపతిబాపు కషికి గుర్తింపుగా 2023కిగాను ఉత్తమ సర్పంచ్ జాతీయ అవార్డు అందజేసినట్టు చెప్పారు. సర్పంచ్ శ్రీపతి బాపు మాట్లాడుతూ.. గత సంవత్సరం అక్టోబర్ 15న ఢిల్లీలో జరిగిన ఆల్ ఇండియా నేషనల్ కాన్ఫరెన్స్‌లో ఈ అవార్డు తీసుకోవాల్సి ఉండేదని, కొన్ని కారణాల వల్ల వెళ్ళలేకపోయామని, అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. పల్లె ప్రగతి, స్వచ్ఛభారత్‌లో మండల, జిల్లా ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డులు సాధించామని అన్నారు. పరిశుభ్రమైన గ్రామం కోసం సొంత ఖర్చుతో 13నెలల పాటు చెత్త సేకరణకు ట్రాక్టర్ ఏర్పాటు చేశామని, గోదావరి దారులు శుభ్రం చేయించామని అన్నారు. యువతకు క్రీడలు,ప్రతిభా ప్రోత్సాహకాలు అందజేశామని అన్నారు. బస్టాండ్ ఆవరణలో మరుగుదొడ్లను సొంత ఖర్చుతో మరమ్మతులు చేపించామన్నారు. ఇలా అన్ని విధాలుగా గ్రామ అభివృద్ధికి కృషి చేసినట్టు చెప్పారు. కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర అధ్యక్షులు యం యం గౌతమ్, రాష్ట్ర కో ఆర్డినేటర్ హెచ్ విష్ణు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల విజయ్‌కుమార్,సెలక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షులు తాటికంటి ఐలయ్య,జాతీయ బీసీ సంఘం జిల్లా బాధ్యులు సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి హెడ్ ఆఫీస్ ఎదుట రిటైర్డ్ ఉద్యోగుల ధర్నా

- సీఎండీకి వినతిపత్రం అందజేత





నవతెలంగాణ -కోల్‌బెల్ట్

సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ ఎదుట వివిధ ఏరియాలకు చెందిన సుమారు 300 మంది సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు ధర్నా నిర్వహించి, సంస్థ సీఎండీ బల రాంనాయక్‌కు వినతిపత్రం అందజేశారు. భూపాల పల్లి ఏరియా నుండి సుమారు 20మంది ఏరియా అధ్యక్షులు గుండేటి సమ్మయ్య ఆధ్వర్యంలో ధర్నాలో పాల్గొన్నారు. కోల్‌మైన్స్ పెన్షన్ 50 శాతం డీఏతో కూడిన పెన్షన్ పెంచాలని, అన్ని రకాల అపరిమిత వైద్య సేవలు దేశవ్యాప్తంగా అమలు పరచాలని, వి శ్రాంత ఉద్యోగులకు సింగరేణి ఆసుపత్రుల్లో మెరు గైన ఉచిత వైద్యం అందించాలని కోరారు. సింగరేణి ఆస్పత్రి వైద్య సేవల్లో సీపీఆర్ఎంఎస్ మెడికల్ కార్డులో 40శాతం ఫీజు కోత విధించొద్దని అన్నారు. మెడికల్ కార్డు పరిమితి రూ.8లక్షల నుండి రూ. 25 లక్షలకు పెంచాలని అన్నారు. ఉద్యోగులకు, అధికారులకు ఒకే విధమైన మెడికల్ కార్డు ఇవ్వాలని కోరారు. అభయ హస్తం గ్యారెంటీ స్కీములు విశ్రాంత ఉద్యోగులకు వర్తింపచేయాలని, తెల్ల రేషన్ కార్డులు, వద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని, 20 లక్షల గ్రాడ్యుటీ సీలింగ్ జూలై 1, 2016 నుంచి చెల్లించాలని, తదితర డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ అలవందర్ వేణుమాధవ్, భూపాలపల్లి ఏరియా పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గిట్లరాజిరెడ్డి, ఉపాధ్యక్షులు మాడుగుల సమ్మిరెడ్డి, బొట్లస్వామి, కొండపాకసాంబయ్య సెక్రెటరీ, కోశాధికారి తోట రాజయ్య, గాజర్ల కొమురయ్య, మారేపల్లి రామస్వామి, భీమయ్య, రమేష్ పాల్గొన్నారు.

జేవీవీ ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్ట్



నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని వివిధ పాఠశాలలో సోమవారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ చెకుముకి సైన్స్ కో కన్వీనర్ నర్సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. 8,9 10వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్‌లు నిర్వహించారు. ఈ నెల 22న పాఠశాలస్థాయి 27న మండలస్థాయి, ఫిబ్రవరి 3న జిల్లాస్థాయిలో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల స్థాయిలో ప్రతి తరగతి నుండి ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు ఒక్కొక్కరికి పాఠశాలలో ముగ్గురిని ఒక టీంగా మండల పోటీలకు ఎంపిక చేసి జిల్లా స్థాయి పోటీలకు పంపిస్తామన్నారు. పిల్లల్లో సృజనాత్మకత వెలికితీయడానికి, గణితం, సాంఘీక, జీవ, భౌతికశాస్త్ర సమకాలిన సైన్సు టెక్నాలజీ తదితర సామాజిక అంశాలపై ప్రశ్నలు ఉంటాయన్నారు. విద్యార్థులను ప్రోత్సహించి చెకుముకి సైన్స్ సంబరాల్లో పాల్గొనే చూడాలన్నారు.

తల్లి మందలించిందని..

- యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-గణపురం

తల్లి మందలించిందని మనస్థాపానికి గురై యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని చెల్పూర్ గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్సై మచ్చ సాంబమూర్తి కథనం ప్రకారం... చెల్పూర్ గ్రామానికి చెందిన శ్రీపతి నిఖిల్ (23) ఎలాంటి పని చేయకుండా ఇంట్లోనే ఖాళీగా ఉంటుండడంతో తల్లిదండ్రులు ఏదైనా పని చేసుకోవాలని మందలించారు. దీంతో మనస్థాపానికి గురైన నిఖిల్ ఆదివారం రాత్రి ఇంట్లో పడుకున్నాడు. తెల్లవారి చూడగా నిఖిల్ లేకపోవడంతో ఇంటి ఆవరణలో చూడగా పురుగుల మందు తాగి పడి ఉన్నాడు. కుటుంబ సభ్యులు గమనిం ఆస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భూపాలపల్లి ఆస్పత్రికి తరలించారు. మతుడి తండ్రి రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.



కొయ్యూర్ యాదవ సంఘం కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మల్హర్‌రావు

భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా అఖిల భారత యాదవ మహాసభ కమిటీలు ఇటీవల రద్దైన విషయం విధితమే. ఈ క్రమంలో సోమవారం మండలంలోని కొయ్యూర్ అఖిల బారత యాదవ మహాసభ గ్రామ కమిటీని నియమించినట్టు హడక్ కమిటీ సభ్యులు యాధండ్ల రామన్న యాదవ్, బోయిని రాజయ్య యాదవ్, కోడారి చిన మల్లయ్య యాదవ్, బొంతల రాజు యాదవ్,చింతల కుమార్ యాదవ్,యాధండ్ల గట్టయ్య యాదవ్ తెలిపారు. అధ్యక్షుడిగా సిద్ది లింగమూర్తి యాదవ్, గౌరవ అధ్యక్షుడుగా సిద్ది శంకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా ఇట్టవెన శరత్ యాదవ్, ఉపాధ్యక్షుడుగా యాధండ్ల రవియాదవ్, కార్యదర్శిగా ఎటేల్లి రాజగట్టు యాదవ్,కోశాధికారిగా మొగిలి రాజయ్య యాదవ్,సలహారుగా కన్నేవెన మల్లయ్య యాదవ్ యూత్ అధ్యక్షుడుగా బోయిని రమాకాంత్‌యాదవ్, ప్రధాన కార్యదర్శిగా మొగిలి సిద్ధార్థ్‌యాదవ్, ఉపాధ్యక్షుడుగా ఏటేల్లి దేవేందర్ యాదవ్, మహిళ అధ్యక్షురాలిగా అక్కల రాజేశ్వరి, ప్రధాన కార్యదర్శిగా సిద్ధి పద్మ, ఉపాధ్యక్షురాలిగా మొగిలి పద్మ, కార్యదర్శిగా గొర్రె శైలజ, కోశాధికారిగా కన్నెవెన మల్లక్క ఎన్నికయ్యారు.

నిత్యావసర సరుకులు పంపిణీ



నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం జలగలంచ, మొండాల తోగు గొత్తి కోయగూడాలకు చెందిన 60కుటుంబాలకు సోమవారం గోవిందరావుపేట మండలానికి చెందిన దుగ్గి శాంతయ్య మెమోరి యల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పప్పులు, సబ్బులు, బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా దుగ్గి శాంతయ్య మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు దుగ్గి మధు రాజ్‌కు మార్ మాట్లాడుతూ తన తండ్రి దుగ్గి శాంతయ్య పేరిట ట్రస్ట్ ఏర్పాటు చేసి ఆయన జ్ఞాపకార్థం పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నట్లు తెలి పారు. పేదలకు నిరంతరం సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు.

వ్యక్తిపై దాడి... ముగ్గురు రిమాండ్

నవతెలంగాణ-మహాదేవపూర్

పాత గొడవల కేసుల్లో ముగ్గురిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై కొట్టె ప్రసాద్ సోమవారం తెలిపారు. అంబట్‌పెల్లికి చెందిన ముగ్గురు తీగల రాజయ్య, తీగల రమేష్, తీగల దుర్గమ్మ పాత గొడవలను మనసులో పెట్టుకొని వారి బంధువైన తీగల గంగులును కట్టెలతో కొట్టగా గాయాలపాలయ్యాడు. తీగల గంగలు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేసి సోమవారం ముగ్గురిని రిమాండ్‌కు పంపామని ఎస్సై తెలిపారు. ఎస్సైవెంట స్థానిక పోలీసులు తదితరులు ఉన్నారు.

దొంగతనం కేసులో ఒకరి రిమాండ్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

దొంగతనం కేసులో ఒకరిని రిమాండ్‌కు తరలించినట్టు ఎస్సై కొట్టే ప్రసాద్ సోమవారం తెలిపారు. మండల కేంద్రం లోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో నాలుగు గ్యాస్ సిలిండర్‌లు చోరీకి గురయ్యాయని కస్తూర్బా గాంధీ పాఠశాల ఎస్.ఓఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేయగా మహాదేవపూర్‌కు చెందిన కుర్రి లక్ష్మణ్ దొంగతనం చేసినట్లు తేలింది. అతన్ని విచారించి అతని నుండి నాలుగు గ్యాస్ సిలిండర్లు రికవరీ చేసి లక్ష్మణ్‌ను రిమాండ్ కు తరలించినట్టు తెలిపారు.

అనారోగ్యంతో ఏఎమ్మార్ కార్మికుడు మృతి

రూ.2లక్షల ఆర్థికసాయం అందజేసిన తోటి కార్మికులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన యువకుడు ఇందారపు రాకేష్(23) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. అతడు కొన్ని సంవత్సరాలుగా కాపురం ఓసిపి బ్లాక్-1 బొగ్గు తవ్వకాలు చేపట్టిన ఏఎమ్మార్ కంపెనీలో కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్నాడు.ఇటీవల రాకేష్ అనారోగ్యంతో మృతి చెందాడు. అతని కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో ఇదే కంపెనీలో మ్యాన్పే ఇన్‌చార్జిగా ఉద్యోగం చేస్తున్న కేశారపు సురేందర్ ఆధ్వర్యంలో ఏఎమ్మార్ కంపెనీ హెడ్ మేనేజర్ చెంద్రమొగిలి, హెచ్‌ఆర్ డీజీఎం రవికుమార్ ప్రోత్సాహంతో మరికొందరు ఉద్యోగుల కార్మికుల సహాయంతో రాకేష్ కుటుంబానికి రూ.2లక్షల ఆర్థిక సహాయం అందజేసి చేయూతనిచ్చారు.

పురుగుల మందు తాగి వద్ధుడు ఆత్మహత్య



నవతెలంగాణ-టేకుమట్ల

పురుగుల మందు తాగి వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని రామకష్టాపూర్-వి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం రామకష్టాపూర్-వి గ్రామానికి చెందిన అడగాని కిషన్‌రావు(65) గత రెండు సంవత్సరాల క్రితం పక్షవాతం రావడంతో ఇంట్లోనే ఉంటుండేవాడని వ్యాధి తగ్గకపోవడంతో మనస్థాపానికి గురై ఆదివారం ఉదయం ఇంట్లోనే పురుగుల మందు తాగి కిందపడిపోయాడు. గమనించిన మృతుడి కుమారుడు వైద్య నిమిత్తం చిట్యాల సివిల్ ఆస్పత్రికి తీసుకెళ్లగా డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు తెలిపారు. కాగా మృతుడి కుమారుడు అడగాని సాంబశివుడు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై గట్ల సుధాకర్ తెలిపారు.



రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన సదస్సు

నవతెలంగాణ-రేగొండ

రోడ్డు ప్రమాదాలపై సోమవారం రేగొండ పోలీస్ స్టేషన్ సమీపంలో రేగొండ ఎస్సై రవికుమార్ ఆధ్వర్యంలో ప్రయాణికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. చిట్యాల సిఐ వేణుచందర్ హాజరై ప్రయాణికులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపొద్దని, అతివేగం ప్రమాదకరమని అన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్‌ను విధిగా వాడాలని సూచించారు. డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్‌లో మాట్లాడొద్దని అన్నారు. రాంగ్ రూట్‌లో వాహనాలు నడపవద్దని, పార్కింగ్ స్థలంలోనే వాహనాలను నిలపాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని వాహనదారులకు హెచ్చరించారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. 18 సంవత్సరాలు నిండని పిల్లలకు వాహనాలను ఇవ్వొద్దని పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 19 లోపు నమోదు చేసుకోవాలి

- జిల్లా సహాయ కార్మిక శాఖ అధికారి వినోద

నవతెలంగాణ- ములుగు



అసంఘటిత రంగాలలో పనిచేస్తూ ఇ-శ్రమ్ పోర్టల్ లో పేరు నమోదు చేసుకొని ప్రమాదవశాత్తు చనిపోయిన అంగవైకల్యం పొందిన కార్మికులకు కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ ఎక్స్ గ్రేషియా ప్రకటించినదని ములుగు జిల్లా సహాయ కార్మిక శాఖ అధికారి వినోద తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద మార్చి 31 2022 వరకు ఈ శ్రమ కార్డు నమోదు చేస్తూ చేసుకొని ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల నామినీలకు రూ.2,00,000, అంగవైకల్యం పొందిన కార్మికులకు రూ. 1,00,000 అందించుచున్నదన్నారు. ములుగు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అర్హత ఉన్న కార్మికులు ఎక్స్ గ్రేషియా కోసం ములుగు కలెక్టరేట్ లోని సహాయ కార్మిక అధికారి కార్యాలయంలో ఫిబ్రవరి 19 లోపు దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు. దరఖాస్తుతో పాటు మరణ ధ్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డు, ఇశ్రమ్ కార్డు, ఎఫ్ఐఆర్, పంచనామా, పోస్టుమార్టం రిపోర్టు, వైద్య ధ్రువీకరణ పత్రం, నామిని బ్యాంక్ అకౌంట్ సమర్పించాలి. దరఖాస్తు ఫారం మరియు ఇతర వివరములకు కార్మిక కార్యాలయంలో సంప్రదించాలని ఆమె తెలిపారు.

కోటగుళ్ళకు పూజా సామాగ్రి వితరణ

నవతెలంగాణ-గణపురం



కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళకు గణపురం మండల కేంద్రానికి చెందిన మామిండ్ల మల్లికార్జునగౌడ్ దంపతులు రూ.10 వేలతో పూజా సామాగ్రిని సోమవారం అందజేశారు. అంతకు ముందు పూజా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం ఆలయ అర్చకులు నరేష్ వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయానికి పూజా సామాగ్రి అందజేసిన లీల మల్లికార్జున్‌గౌడ్ దంపతులకు కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

ప్రమాదపుటంచున ప్రయాణం...

నవతెలంగాణ-మంగపేట



మానవ రవాణాకు వినియోగించకూడని గూడ్స్ వాహనాల్లో ప్రయాణం ప్రమాదమని తెలిసినా కొంతమంది అత్యుత్సాహంతో ప్రయాణిస్తున్నారు. ముఖ్యంగా కూలీల కొరతను ఎదుర్కొంటున్న కొంతమంది రైతులు ఇలాంటి వాహనాలను ఏర్పాటుచేసి కూలీలను పొలాల వద్దకు తరలిస్తున్నారు. మరికొంత మంది సమీప గ్రామాల్లోని తమ బంధువుల ఇంట్లో జరిగే వేడుకలకు వెళ్లడానికి తక్కువ కిరాయికి వస్తున్నాయని ఈ గూడ్స్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు. గూడ్స్ వాహనాలలో మానవ రవాణా నేరమని తెలిసినా ఉపాధి కోసం తప్పని పరిస్థితుల్లో కొందరు ఈ పని చేస్తున్నారు. ఏదేమైనా ఇలాంటి వాహనాలలో కిక్కిరిసి వెళ్లడం ప్రమాదమని హెచ్చరిస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. గతంలో ఇలా ప్రయాణించి ప్రమాదాల బారిన పడి కాళ్ళు చేతులు విరగడంతో పాటు ప్రాణాలు పోగొట్టుకున్నవాళ్ళు ఉన్నారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు ప్రజలకు, గూడ్స్ వాహనాల యజమానులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పలువురు పేర్కొంటున్నారు.

నేషనల్ అవార్డుకు సుంకు రమేష్ ఎంపిక

నవతెలంగాణ-మల్హర్‌రావు



కాటారం మండలంలోని ధన్వాడ గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు సుంకు రమేష్ వైద్య రత్న నేసనల్ అవార్డుకు ఎంపికయినట్లు బహుజన సాహిత్య అకాడమీ ఎంపిక కమిటీ రాష్ట్ర సభ్యుడు వంగ కుమారస్వామి తెలిపారు. సెలక్ట్ పత్రాన్ని సోమవారం హైదరాబాద్ బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకష్ణ చేతులమీదుగా అందజేశారు.ఈ అవార్డును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని తిరుపతిలో గండమనేని శివయ్య మెమోరియల్ ట్రస్ట్ భవన్ లో 17 రాష్ట్రాల నుంచి 500 మంది డెలిగేటు ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొనడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా మాట్లాడారు రమేష్ గత 30 సంవత్సరాలుగా కాటారం మండల పరిధిలోని గ్రామాలకు వైద్య సేవలందిస్తూ ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. కరోనా సమయంలో ప్రాణాలను తెగించి ప్రజలకు వైద్య సేవలు సహాయ సహకారాలు అందించారన్నారు. అవార్డుకు ఎంపిక పట్ల తన బాధ్యత మరింత పెరిగిందని అన్నారు. వైద్య రత్న నేషనల్ అవార్డు వచ్చేందుకు కృషి చేసిన జిల్లా అధ్యక్షులు తాటికంటే ఐలన్న, రాష్ట్ర సెలెక్ట్ కమిటీ మెంబర్ వంగ కుమారస్వామికి సుంకు రమేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎం గౌతమ్, ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల విజయ్ కుమార్ పాల్గొన్నారు.



మంత్రికిఘనస్వాగతం పలికిన వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ -మహాముత్తారం

విదేశీ పర్యటనను దిగ్విజయంగా ముగించుకున్న ఎఐసిసి కార్యదర్శి రాష్ట్ర ఐటీ పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోమవారం స్వదేశానికి వచ్చారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ఎయిర్ పోర్టులో మంత్రి శ్రీధర్ బాబుకు రాష్ట్ర ఎలక్షన్ క్యాంపెనింగ్ జాయింట్ కన్వీనర్ ఇనుకొండ వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుదాటి సుగుణాకర్ రావు, మల్లారెడ్డి ఘన స్వాగతం పలికి సన్మానిం చారు.

బాలుడి వైద్యానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలం లోని చల్వాయి గ్రామానికి చెందిన వేముల నాగరాజు మౌనికల చిన్న కుమారుడు లక్ష్మణ్ గాయాల పాలై హన్మ కొండలోని డాల్ఫిన్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. సోమవారం కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ వారిని పరామర్శించి వైద్య సహాయం కోసం రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కాగా లక్ష్మన్ ఆడుకుంటూ కిందపడడంతో రక్తం గడ్డ కట్టిందని ఆపరేషన్‌కు రూ.6 లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. బాధిత కుటుంబంను దాతలు ఆదుకోవాలని కోరగా పైడాకుల అశోక్ ఆర్థికసాయం అందించి మానవత్వాన్ని చాటుకుని అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

ఎమ్మెల్సీ ఓటర్‌గా నమోదు చేసుకోవాలి

యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్

నవతెలంగాణ- ములుగు



2020 నవంబర్ 1 వరకు డిగ్రీ పూర్తి చేసిన ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటర్‌గా నమోదు చేసుకోవాలని, ఇందుకు యూత్ కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మం డలాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రతి మండలంలో పట్టభద్రులను కలిసి ఎమ్మెల్సీ ఓటును నమోదు చేయాలని కోరారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసినా పట్టభద్రులు కూడా మళ్ళీ తహసీల్దార్ కార్యాల యంలో కావాల్సిన పత్రాలు సమర్పించి ఓటర్‌గా నమోదు చేసుకోవాల న్నారు. ఓటర్‌నమోదును పట్టభద్రులందరు సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఫిబ్రవరి 6 వరకు చివరి తేదీ అని, ఉత్సాహంగా పని చేసి పట్ట భద్రుల ఓట్లను నమోదు చేయించాలని, పట్టభద్రులకు సహకరించాలని యూత్ కాంగ్రెస్ నాయకులకు సూచించారు.


అక్రమ డిప్యూటేషన్లు రద్దు చేయాలి

- డీటీఎఫ్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చాప బాబు దొర

నవతెలంగాణ-గోవిందరావుపేట



జిల్లాలోని ఉపాధ్యాయుల అక్రమ డిప్యూటీషర్లను రద్దు చేయాలని డీటీఎఫ్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చాప బాబు దొర అన్నారు. సోమవారం మండలంలోని పస్రా జెడ్‌పీఎస్ఎస్ పాఠశాల ఆవరణలో డిటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా చాప బాబు దొర హాజరై క్యాలెండర్ డైరీ ఆవిష్కరించి మాట్లాడారు. ఉపాధ్యాయులు పాఠశాలలో కాకుండా తమకు నచ్చిన ప్రదేశాలలో డిప్యూటేషన్ వేయించుకుని పాఠశాలలకు వెళ్లకుండా వేతనాలు పొందుతున్నారని అన్నారు. డిప్యూటేషన్ పేరుతో తమకు నచ్చిన పదవులలో కొనసాగుతున్నారని, దీనిని డీటీఎఫ్ ఖండిస్తుందని అన్నారు. పెండింగ్ బిల్లులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని కోరారు. ఉపాధ్యాయులకు బోధనలో స్వేచ్ఛ లేకుండా ప్రభుత్వం పాఠశాలలలో ప్రవేశపెట్టిన ఉన్నతి, ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాలు రద్దు చేయాలని అన్నారు.



వారం రోజుల్లో సర్పంచ్‌ల పదవీకాలం పూర్తి

ఆందోళనలో ప్రథమ పౌరులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

దేశాభివద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే.. రాష్ట్రం.. దేశం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుంది. ఆ అభివృద్ధిని ముందుకు నడిపించే రథసారధులైన సర్పంచులు.. ఇప్పుడు తలలు పట్టుకుం టున్నారు. మరో వారం రోజుల్లో తెలంగాణ సర్పంచుల పదవీకాలం ముగియనుంది. ఐదేళ్ల కాలంలో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. సర్పంచులు. దా నికి లక్షల్లో బిల్లులు అయ్యాయి. ఇప్పుడు ఆ బిల్లులు అన్నీ పెండింగ్‌లో పడ్డాయి. సర్పంచులకు పదవి నుంచి దిగిపోయే చివరి క్షణంలోనూ ఆ పెండింగ్ బిల్లులు రాకపో వడంతో ఆందోళనలో పడ్డారు. ఫిబ్రవరి మొదటివారంతో సర్పంచుల పదవీకాలం ముగియనుంది. ఐదేళ్ల కాలంలో అభివద్ధి పనులకు ఖర్చుచేసిన బిల్లులు లక్షల్లో పెండింగ్ లో ఉండడంతో పదవికాలం దగ్గర పడు తున్న కొద్దీ.. వారిలో టెంక్షన్ మొదలైంది. రావాల్సిన బిల్లుల కోసం ఎదురు చూస్తూ ఆందోళన, అయోమయంలో పడ్డారు. మొత్తం రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొన్నట్టు తెలుస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులను జనాభా ప్రతిపాదికన వస్తాయి. అయితే రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు ఏడాదిన్నరగా అతీగతీ లేవు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే 15వ ఆర్థిక సంఘం నిధులే గ్రామ పంచా యతీలకు దిక్కుగా నిలిచాయి. ఆ నిధులు సిబ్బంది జీతా లు, కరెంట్ బిల్లులకే సరిపోతు గ్రామాల్లో కొనుగోలు చేసిన ట్రాక్టర్ ఈఎంఐ, డీజిల్, మురుగు కాల్వల శుభ్రం, వీధిలై ట్లు, వాటర్ పైపుల లీకేజీలు, రోడ్ల శుభ్రతకు సరిపోతు న్నాయి. దీంతో పాటు గ్రామాల్లో సీసీ రోడ్లతోపాటు అనేక అభివృద్ధి పనులకు సొంత డబ్బులతో పాటు.. బయటి నుంచి లక్షల్లో అప్పులు తెచ్చి పనులు చేశారు. ఇప్పుడు పదవీకాలం దగ్గర పడుతున్నకొద్దీ కొందరిలో ఆందోళన ఎ క్కువతుంది. వడ్డీకి తెచ్చి గ్రామాభివద్ధి కోసం పాటుపడితే బిల్లులు రాకపో వడంతో.. పలు ప్రాంతాల్లో పలువురు సర్పంచులు తనువులు చాలిం చారు. గతేడాది బిల్లుల కోసం సర్పంచులు పట్టుబట్టగా అసెంబ్లీ ఎన్నికలు రావడం.. వెంటనే ఎన్నికల కోడ్ విధించడటంతో.. బిల్లులకు బ్రేక్ పడింది. ఎన్నికల తర్వాత ప్రభుత్వం మారడంతో సర్పంచ్లకు ఏంచేయాలో అర్థం కావడం లేదు. మెజార్టీ పంచాయతీల సర్పంచులు బీఆర్ఎస్ చెందినవారే కావడంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తేలేకపోతున్నారు. ప్రభుత్వం సర్పంచ్‌ల పట్ల చొరవచూపి పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరుతున్నారు.

అయోధ్యలో రామ విగ్రహం ప్రతిష్ట సందర్భంగా కిక్కిరిసిన ఆలయాలు

నవతెలంగాణ-మంగపేట



అయోధ్యలో శ్రీ రామ విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా మండలంలో పండగ వాతావరణం నెలకొంది. ప్రతి ఇంటిలో ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రమైన మంగపేటలో శ్రీ ఉమా చంద్రశేఖర స్వామి ఆలయ కమిటీ మరియు జ్వాలా యూత్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రాణ ప్రతిష్ట వేడుకలు వైభవంగా జరిగాయి. మల్లూరు హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం, కమలా పురం రామాలయం, రాజుపేట శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయాలు కిటకిటలాడాయి.

గణపురం : అయోధ్యలో రామ విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా గణపురం మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లోని ఆలయాలు సోమవారం కిక్కిరిసాయి. మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి రామస్వామి దేవాలయంలో ఎస్సై మచ్చ సాంబమూర్తి ఆధ్వర్యంలో ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేశారు. బుద్ధారం గ్రామంలోని శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం హనుమాన్ స్వాముల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు శేషం శేషాచార్యులు, శ్రీధర్వాసులాచార్యులు, శ్రీ శ్రీనివాసచార్యులు పూజలు చేశారు. వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్, బండారి శంకర్, బటిక స్వామి బూర రాజగోపాల్, మాదాసు మొగిలి, పోదిల శ్రీను, సంగేపు రమేష్, ఒద్దుల రామదాసు, సంగేపు ధనుంజయ, బండి కట్ల బ్రహ్మచారి, గ్రామస్తులు పాల్గొన్నారు

గోవిందరావుపేట : అయోధ్య రామ మందిర భవ్య క్షేత్ర ప్రారంభోత్సవం సందర్భంగా మండలంలోని దుంపల గూడెం గ్రామంలోని రామాలయంలో సోమవారం శ్రీ బాల రాముడి ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బొబ్బా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బొబ్బ విజయ రెడ్డి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపి కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీరాముని శోభయాత్ర, రామాలయంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బుబ్బా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విజయ్ రెడ్డిని గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. ఐఎన్‌టియుసి (కాంగ్రెస్) ములుగు జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ భూక్య వాణిరాజు, ఉపసర్పంచ్ కట్ల జనార్ధన్ రెడ్డి, సూది రెడ్డి జనార్ధన్‌రెడ్డి , సామ చిట్టీ బాబు, బొల్లు కుమార్, మధు సుదన్, బోల్లు యకాంబరం, ఎర్రబోయిన కుమార స్వామి, బానోత్ రాజు, లావుడ్య రాజు, దోనికల రాఘవులు, కందుల బాబు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు, అన్నదానాలు



ములుగు : అయోధ్య రామ మందిరంలో బాల రాముడి విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా వెంకటాపూర్ మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామంలోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితుడు కొలనుపాక శివుడు ఆధ్వర్యంలో పూజలు చేశారు. అనంతరం ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని వెంకటాపూర్ ఎస్ఐ చల్లరాజు ప్రా రంభించారు. గ్రామస్తులు ఎస్సైని ఘనంగా సన్మానించారు. గ్రామస్తులు బేతి సతీష్, బైకని చిన్న రాజయ్య, బండి శ్రీను, పులి కోటయ్య, మెంతుల వంశీ, కుమార్, సంతోష్, రంజిత్, నరేష్, బన్నీరమేష్ , సంపత్, శివుడు, అచ్యుత్, తిరుపతి, రాజు, రవి, ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహా అన్నదాన కార్యక్రమం



తాడ్వాయి : మండలంలోని కాటాపూర్‌లో సోమవారం బాల రాముని ప్రాణ ప్రతిష్ట(వేడుకలు) కార్యక్రమం ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్ పులి నరసయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎన్ఆర్ఐ పులి రవి గౌడ్- మమత ఆర్థిక సహకారంతో మహా అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్ పులి నర్సయ్య గౌడ్ మాట్లా డుతూ.. ఒక వ్యక్తి మానసికంగా ఉల్లాసంగా ఎదగాలంటే ఆధ్యాత్మిక చింతన అవసరమని అన్నారు. సర్పంచ్ గౌరమ్మ, వివిధ కుల సంఘాల పెద్దలు, యూత్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



వెంకటాపురం : అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా మండల కేంద్రం లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బస్టాండ్ సెంటర్ లో రాముని చిత్రపాలు ఆవిష్కరించి పూజలు చేశారు. విజన్ పబ్లిక్ స్కూల్‌లో చిన్నారులతో రాముడు, సీత, లక్ష్మణుడు, హనుమంతుని వేషదారణతో పూజలు నిర్వహించారు. కరస్పాండెంట్ బహుబాలేంద్రుని వెంకతరామారావు విద్యార్థులకు రామ చంద్రుల జీవిత చరిత్ర వివరించారు. అనంతరం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



మహదేవపూర్ : అయోధ్యలో శ్రీ బాల రాముడి ప్రాణ ప్రతిష్ట మహోత్సవ సందర్భంగా మహదేవపూర్ మండల కేంద్రంతో పాటు కాళేశ్వరం, మందరగిరి వెంకటేశ్వర స్వామి, సూరారం శివాలయం, అంబటిపల్లి అమరేశ్వర ఆలయం, రాపల్లికోట ఆంజనేయ టెంపుల్ ఎలిగేశ్వరం అన్నారం ఎనకపల్లి, బెగులూరు, కుదురుపల్లి బ్రాహ్మణపల్లి ఎడపల్లి, మెట్పల్లి గ్రామాలలో ప్రత్యేక పూజలతోపాటు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

ఎంజీఎం పాఠశాలలో...



గణపురం : మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధి ఎంజీఎం హైస్కూల్‌లో సోమ వారం అయోధ్య బలరామ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు, ఉపా ధ్యాయులు పాల్గొనడంతో ఆధ్యాత్మిక శోభ సంతరించు కుంది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ.. ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత కలుగుతుందని అన్నారు. పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలివేరు శ్రీనివాస , ప్రిన్సిపల్ మధుకర్, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర కమిటీ తరపున సోమవారం హనుమకొండ తహశీల్దార్ విజయ కుమార్‌కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యద ర్శి ఎన్‌రెడ్డి హంసరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు పరచా లని రెండు లక్షల రైతు పంట రుణాలను మాఫీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి, ఎండీ.ఉస్మాన్, ఎండి.అస్రఫ్, రాజక్క, సుధాకర్ , రవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీతారాముల శోభాయాత్ర



నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తిలో సీతారాముల శోభ యాత్ర సోమవారం ఘనంగా జరిగింది. అయోధ్య నగరంలో బాలరా ముని విగ్రహ ప్రాణప్రతిష్టాపన సంధర్భంగా డివిజన్ లో శ్రీ సీతారాముల విగ్రహాలని స్థానిక వేంకటేశ్వరస్వామి దేవాలయం నుండి ఊరే గింపుతో రామ భక్తులు శోభాయాత్ర నిర్వహించి శ్రీభక్తమార్కాండేయ స్వామి శివాలయం వరకు యాత్ర నిర్వహించారు. ఈ వేడుకలో స్థానిక డివిజన్ కార్పో రేటర్ గురుమూర్తి శివకుమార్, నగర ప్రముఖులు పిట్టల కుమారస్వా మి, శీలం పార్ధసారధి, చకిలం రాజేశ్వర రావు, మారపెల్లి రాంచంద్రా రెడ్డి, పాపిశెట్టి శ్రీధర్, గౌరిశెట్టి కష్ణ మూర్తి, దీకొండ భిక్షపతి, మెండు రామకోటి, వేదపండిత పురోహితులు దెహగం రమేష్ శర్మా వేదాం తం పార్ధసారధి, సంపత్, గురుమూర్తి భద్రదేవ్, రామ భక్తులు, నగర ప్రముఖులు, పట్టణ వాసులు పాల్గొన్నారు.

రామాలయ అభివృద్ధికి నిధులు మంజూరు : మంత్రి సురేఖ















నవతెలంగాణ-కాశిబుగ్గ

19వ డివిజన్ ఓసిటీ లోని సీతారామాంజనేయ ఆలయ అభివద్ధికి నిధులు మంజూరు చేసినట్లు రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. అయోధ్యలోబలరాముని ప్రాణప్రతిష్ట సందర్భంగా సోమవారం కాశిబుగ్గ ఓసిటి లోని సీతారామాంజనేయ దేవాలయంలో కొండ సురేఖ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీతారామాలయం లో కళ్యాణ మండపంతో పాటు ఇతర అభివద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం జరిగిన మహా అన్నదాన కార్యక్రమాన్ని కొండ సురేఖ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గుండేటి నరేంద్ర కుమార్, ఓని స్వర్ణలత భాస్కర్, కాంగ్రెస్ నాయకులు నల్గొండ రమేష్, నవీన్ రాజ్, దాసరి రాజేష్, పుష్ప, కూచన రవీందర్, వసిం, పూర్ణేందర్ రెడ్డి, సందీప్, సతీష్, ఆలయ అభివద్ధి కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

అయోధ్యలో సోమవారం జరిగిన బలరాముని ప్రాణ ప్రతిష్ట మహోత్సవాన్ని 14వ డివిజన్ ఏనుమాముల ఎన్టీఆర్ నగర్ లో ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రజలు ప్రత్యక్ష ప్రసారాన్ని తిలకించారు. అయోధ్యలో రాముని ప్రాణప్రతిష్ట సందర్భంగా ఎన్టీఆర్ నగర్ లోని హనుమాన్ దేవాలయంలో గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏనుమాముల సిఐ మహేందర్ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

కళ్యాణ మహోత్సవానికి హాజరైన సీపీ..

కాజీపేట : అయోధ్యలో జరిగే శ్రీరామ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా కాజీపేట జూబ్లీ మార్కెట్‌లోని గల అభయాంజనేయ స్వామి దేవాలయంలో అర్చకులు జాగర్లపూడి శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవానికి నగర పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా హాజరై ప్రత్యేక పూజలు జరిపారు, అనంతరం మహా అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా దుర్గాదేవి కాలనీలో ...

హనుమకొండ : గ్రేటర్ వరంగల్ 31వ డివిజన్ దుర్గాదేవి కాలనీలో దుర్గాదేవి యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అయోధ్యలోని బాలరాముని విగ్రహ ప్రాణప్రతిష్ట సందర్భంగా అక్కడ జరుగుతున్న కార్యక్రమాన్ని ఎల్ఈడీలు ఏర్పాటు చేసి ప్రత్యక్ష ప్రసారాన్ని ఎర్పాటు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్ వేల్పుల మోహన్ రావు తదితరులు హాజరయ్యారు.

దాసాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

హనుమకొండ చౌరస్తా : అయోధ్యలో బాలరాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా సోమవారం హనుమకొండ జిల్లా 54వ డివిజన్ పరిధిలోని దాసంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎల్ఇడి స్క్రీన్ పై అయోధ్యలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జరుగుతున్న ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని స్థానిక ప్రజలతో కలిసి వీక్షించిన బిజెపి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, భక్తులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

55వ డివిజన్ భీమారంలో ఆంజనేయస్వామి దేవాలయంలో సోమ వారం వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్.నాగరాజు దర్శించిపూజలు చేశారు. ఈ సందర్భంగా డివిజన్ నాయకులు ఎమ్మెల్యేను శాలువాలతో ఘనంగా సన్మానించా రు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బూర సారంగపాణి గౌడ్, డివిజన్ అధ్య క్షులు సంఘాల ప్రేమ్‌కుమార్, మార్కరాజు, బూర శ్రీకాంత్ గౌడ్, చిట్టిబాబు, అటి కం ప్రదీప్‌గౌడ్, నవీన్, అరికిల్ల నాగరాజు, అల్లం సన్నీ సంఘాల వంశీ, చింటూ శశి గౌడ్ బూర రాజేందర్, మహిళా సోదరిమణులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రామనామంతో దేవాలయాలు

మట్టెవాడ : యావత్ భారతదేశం ఉద్విగ్న బరితంగా ఎదురుచూసిన అయోధ్య రామాలయంలో బాలరాముని విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం ఘనంగా జరిగిన సందర్భంగా వరంగల్ తూర్పునగరంలోని పలు ఆలయాలు శోభాయ మానంగా వెలుగొందాయి. రామనామంతో ప్రజల జైశ్రీరామ్ అంటూ పలు దేవాలయాల్లో విశేష పూజలను నిర్వహించారు. ఏ దేవాలయంలో చూసిన ఆధ్యాత్మిక శోభ గుర్తొచ్చినట్టు కనపడింది మహిళలు మంగళ హారతులు ఇస్తూ శ్రీరామునికి జై అంటూ భక్తి కీర్తనలు పాడారు. బట్టల బజారులోని బాల వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బాటసారులకు అన్న ప్రసాదాన్ని అందజేశారు.

25వ డివిజన్లో కార్పొరేటర్ బసవరాజు శిరీష శ్రీమాన్ ఆధ్వర్యంలో రత్న హెూటల్ వద్ద ప్రజలకు అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా అన్న ప్రసాద వితరణను ఘనంగా నిర్వహించారు. ఉసుసు, కరీమాబాద్ బొమ్మల గుడి, శివానగర్లోని శ్రీరామచంద్రస్వామి దేవాలయం, కాశీ విశ్వేశ్వర స్వామి, ఆకారపు వారి గుడి, గోవిందరాజుల గుడి తో పాటు తూర్పు లోని పలు డివిజన్లలో కొలువైయున్న పలు దేవాలయాలలో శ్రీరామునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, శోభాయాత్రలు చేపట్టడంతో పాటు అన్న ప్రసాద వితరణ చేశారు.

వైబోవేతంగా శ్రీరాముని శోభాయాత్ర

అయోధ్యలోని శ్రీరామ విగ్రహ ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకొని సోమవారం చరిత్రకు నిలయమైన గోవిందాద్రి కొండపైన కొలువై ఉన్న గోవిందా రాజుల ఆలయం నుండి శ్రీరాముని శోభాయాత్రను కన్నులకు పండుగగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శోభాయాత్రను గంగు ఉపేంద్ర శర్మ చేతుల మీదుగా ప్రారంభించారు. గోవిందరాజుల ఆలయం నుండి ప్రారంభమైన శోభాయాత్ర, స్టేషన్లో హెడ్ పోస్ట్ ఆఫీస్ చౌరస్తా దుర్గేశ్వర స్వామి ఆలయం ఎల్లం బజార్ మీదుగా లక్ష్మీ టాకీస్ గిర్మాజిపేట నుండి తిరిగి గోవిందరాజుల స్వామి ఉత్సవమూర్తుల ఆలయం వద్ద వరకు కొనసాగింది. శోభాయాత్రకుఅశేషంగా భక్తజనులు తరలివచ్చారు. శోభాయాత్రకు విచ్చేసిన భక్తులకు స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అనువంశిక అర్చకులు వారియోగుల లక్ష్మణస్వామి పవన్ కుమార్ స్వామి క్రాంతి కుమార్ స్వామి దాతలు ఆకుల అమరేందర్ మరుపెళ్లి సంజీవరావు, బండ శ్రీనివాస్, రాపాక ఉపేందర్, శశిధర్, తోట శివ, నర్రా శశిధర్, శశికాంత్, దిలీప్, శివ, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

చింతనెక్కొండ రామాలయంలో ...

పర్వతగిరి : మండలంలోని చింత నెక్కొండ గ్రామంలో శ్రీ సీతారాముల ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం అయోధ్యలోని బాల రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా చింత నెక్కొండ గ్రామంలో సీతారాముల వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గటిక సుష్మా మహేష్, ఉపసర్పంచ్ దర్నోజు దేవేందర్, ఎంపిటిసిలు మౌనిక, సుభాషిణి, మాజీ ఎంపీటీసీ కుడికాల శ్రీధర్, గ్రామ పురోహితులు రాంబాబు, హనుమాన్ భక్తులు గురు బ్రహ్మాచారి, సాయిలు, నాగరాజు, అశోక్, శ్రీను, దేవేందర్, కష్ణ గ్రామ ప్రజలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఓగ్లాపూర్ డిస్నీల్యాండ్‌లో ....

దామెర : మండలం ఒగ్లాపూర్ లోని డిస్నీల్యాండ్ ఈ టెక్నో పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా జై శ్రీరామ్ ఆకారంలో విద్యార్థులు కూర్చొని తమ భక్తి భావాలను చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులందరూ శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమం తిలకించేటట్లుగా పాఠశాల యాజమాన్యం లైవ్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరాస్పాండెంట్ శ్రీమతి శోభారాణి డైరెక్టర్లు రాకేష్ భాను' దినేష్ చందర్ మరియు ఉపాధ్యాయ బందం పాల్గొన్నారు. పాఠశాల డైరెక్టర్లు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరూ భక్తి భావాలను పెంపొందించుకోవాలని అప్పుడే జీవితంలో ఎలాంటి తప్పులు చేయకుండా ఉంటారని ప్రతి భారతీయుడు తప్పకుండా రామాయణం చదవాలని అన్నారు.

ఎర్రగట్టు కిట్స్ సెంట్రల్ లైబ్రరీలో ఐట్రిపుల్‌ఈ ఎక్స్‌ప్లోర్ వర్క్‌షాప్



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎర్రగట్టుగుట్ట కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల సెంట్రల్ లైబ్రరీలో సోమవారం ఒక్కరోజు ట్రిపుల్‌ఈ ఎక్స్‌ప్లోర్ వర్క్ షాప్ జరిగింది. ఈ సందర్భంగా కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో ముఖ్య అతిథిగా తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల ఐఈఈఈ ట్రైనింగ్ మేనేజర్ ఎంఎస్.శ్రీనివాస్, డీన్ అకడమిక్ అఫైర్స్ ప్రొఫెసర్ కె.వేణుమాధవ్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎస్.శ్రీనివాస్ మాట్లాడుతూ ఐట్రిపుల్‌ఈ ఎక్స్‌ప్లోర్ అప్‌గ్రేడ్ చేసిన సంస్కరణ, సాహిత్యం/క్రమబద్ధమైన సమీక్ష కోసం సంబంధిత సమాచారాన్ని కనుగొనడం జరిగిందన్నారు. అవసరమైన కంటెంట్ సమాచారాన్ని సులభంగా యాక్సెస్ చేయడానికి ప్రాథమిక, అధునాతన శోధన వ్యూహం, వారి పండితుల పని కోసం ప్రసిద్ధ తాజా సమాచారాన్ని కనుగొనడం, ఔత్సాహికుల కోసం రచయిత డిజిటల్ టూల్ బాక్స్ పరిచయం గురించి హైలైట్ చేశారు. సమాజానికి అవసరమైన ప్రాజెక్టులను రూపొందించడానికి అభ్యాసకుల ప్రయోజనం కోసం ఇ-వనరుల కోసం రిమోట్ యాక్సెస్‌ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా లైబ్రేరియన్ డాక్టర్ కె.ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ కిట్స్ యాజమాన్యం డిజిటల్ లైబ్రరీ, ప్రముఖ ఆన్‌లైన్ జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్ వంటి అత్యాధునిక లైబ్రరీ సౌకర్యాలను కల్పిస్తోందన్నారు. 16115 శీర్షికలు, బ్యాక్ వాల్యూమ్‌లు, 6022 ఈ-బుక్స్, 50866 ఆన్‌లైన్ జర్నల్స్‌తో 84575 పుస్తకాలను ఏబీసీటీఈ ద్వారా అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి మాట్లాడుతూ సంస్థ అందిస్తున్న సెంట్రల్ లైబ్రరీసౌకర్యాల వినియోగంపై విద్యార్థులు దృష్టి సారించాలని కోరారు. తాజా సాంకేతిక డొమైన్‌లపై జ్ఞానాన్ని నవీకరించడానికి లైబ్రరీలో ఎక్కువ సమయం గడపడం చాలా ముఖ్యమన్నారు. ఐఐఆర్ ఈ సంస్కృతిని పెంపొందించడానికి, లైవ్ ప్రాజెక్ట్‌ను రూపొందించడానికి విద్యార్థి సంఘం ప్రయోజనం కోసం మేము ఇ-వనరుల కోసం రిమోట్ యాక్సెస్‌ను కూడా ప్రవేశపెట్టామని తెలిపారు. నైపుణ్యంతో పాటు సజనాత్మకతను జోడించి నాణ్యతలను అందించాలన్నారు.

ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ కె.ఇంద్రసేనారెడ్డి, డీన్ అకడమిక్ అఫైర్స్ ప్రొఫెసర్ కె.వేణుమాధవ్, లైబ్రరీ అడ్వైజరీ కమిటీ అధ్యక్షురాలు ప్రొఫెసర్ ఎం.శ్రీలత, సభ్యులు, ఫిజికల్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ డి.ప్రభాకరచారి, అసిస్టెంట్ లైబ్రేరియన్ యమ్.నిరంజన్, డిపార్ట్‌మెంట్ ఇంచార్జ్ వెంకట్రాములు, అధ్యాపకులు అబ్దుల్ మొయిద్ సయ్యద్, లైబ్రరీ సిబ్బంది, వివిధ విభాగాల డీన్స్, విభాగాదిపతులు, పలువురు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులు ప్రజల కోసమే పనిచేయాలి : ఎమ్మెల్యే నాగరాజు

- విద్యా, వైద్యంపై ప్రత్యేక దృష్టి
- పంచాయితీల పెండింగ్ బిల్లుల చెల్లింపులకు కృషి
- పనుల నాణ్యత విషయంలో రాజీలేదు



నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రభుత్వంలో పనిచేసే అధికారులు ప్రజల కోసమే పనిచేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో సోమవారం ఎంపీపీ కేతపాక సునితరాజు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ ఖజానాను ఖాళీ చేసిందని దుయ్యబట్టారు. ప్రస్తుతం ప్రజాశీర్వాదంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసమే ప్రణాళికలు రూపొందించి వాటి అమలుకు కృషి చేస్తుందన్నారు. విద్యావైద్యంపై ప్రత్యేక దృష్టిసారించి పేద ప్రజలకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వైద్యం అందించే దిశగా పనిచేస్తుందన్నారు. గత ప్రభుత్వాలు పేద ప్రజల సంక్షేమాన్ని విస్మరించి కనీసం ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు, తాగునీరు, అదనపు తరగతి గదులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వ పాఠశాలలన్ని అసాంఘీక కార్యకలాపాలను నిలయాలుగా మారాయని, ఆకతాయిలకు బెల్ట్‌షాపు అడ్డాలుగా మారి దయనీయమైన స్థితిలో కనిపించడంపై మండల విద్యాశాఖ అదికారిపై మండిపడ్డారు. ఈ విషయం ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి ఎందుకు తీసుకెళ్లలేదని, ఇప్పటికైన విద్యా సంస్థలలో నెలకొన్న అసాంఘీక కార్యకలాపాలపై ఫిర్యాదు చేయాలని ఆదేశించారు. గ్రామాలలో లింకు రోడ్లు సరిగా లేక ఆయా గ్రామాల ప్రజలు దూర ప్రాంతాల నుంచి తమ తమ గమ్యస్థానాలకు చేరుకోవాల్సి వస్తుందని సంబంధిత రోడ్లు భవనాల శాఖ అధికారులు ఎందుకు ప్రణాళికలు రూపొందించలేదని ప్రశ్నించారు. ఇప్పటికైన సంబంధిత డీపీఆర్‌ను రూపొందించి గ్రామీణ లింకురోడ్ల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

ప్రస్తుతం ఆయా గ్రామాలలో చెరువులు, కుంటలు కబ్జాకు గురవుతున్నాయనే ఫిర్యాదులు అందుతున్నాయని సంబంధిత ఇరిగేషన్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అంతేకాకుండా చెరువులు, కుంటల పునరుద్ధరణ పనులకు సత్వరమే ప్రణాళికలు రూపొందించి సిద్ధం చేయాలని ఆదేశించారు. పనుల నాణ్యతా ప్రమాణాలలో ఎట్టి పరిస్థితుల్లో రాజీపడేదిలేదని తేల్చి చెప్పారు. చేసిన పనులకు ప్రభుత్వం నుంచి బిల్లులు రాక సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కాంట్రాక్టర్‌లు అనేక ఇబ్బందులు పడుతున్నారని అప్పుల బాధతో ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితులు దాపురించాయని పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా పనుల నాణ్యత ప్రమాణాలకు లోబడి పనిచేసిన లక్షలోపు బిల్లులు కలిగిన వారికి సత్వరమే బిల్లులు చెల్లించే విధంగా ప్రభుత్వంతో చర్చించి సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పనులు చేయకుండా బిల్లులచెల్లింపులు చేస్తే క్రిమినల్ కేసులు తప్పవని, నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా పనులు చేసి బిల్లులు పొందినట్లు ఫిర్యాదుల వస్తే విజిలెన్స్ అధికారులతో విచారించి క్రిమినల్ కేసుల నమోదుకు చర్యలు తీసుకుంటామని ఆ విషయంలో రాజీపడేదేలేదని ఎమ్మెల్యేఖరాఖండిగా తేల్చిచెప్పారు.

ఈ సందర్భంగా నిర్వహించిన సమీక్షా సమావేశంలో సీతంపేట సర్పంచ్ జనగాం శరత్‌కుమార్ పశువుల వైద్య అధికారి క్రాంతి పనితీరుపై ఎమ్మెల్యే దృష్టికి తీసురాగా అటువంటి అధికారులపై శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలు చేసి రైతులకు సరియైన అవగాహన కల్పించకపోవడం వల్లే ప్రస్తుతం వరి చనిపోయి రైతులు ఆందోళన చెందుతున్నారని సర్పంచ్‌లు పెద్ది తిరుపతమ్మ ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల వ్యవసాయ అధికారి తక్షణమే వాట్సాప్ సమూహాన్ని ఏర్పాటు చేసి ప్రతి సర్పంచ్, ఎంపీటీసీ, పంచాయతీ కార్యదర్శులను సభ్యులుగా చేర్చి ఎప్పటికప్పుడు వ్యవసాయ పనివిధానం, రైతులు పాటించవలసిన సూచనలు చేసి అవగాహన కల్పిస్తే ఇటువంటి సమస్యలుండవని తెలిపారు. అభయహస్తం డబ్బుల చెల్లింపుల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మహిళలకు సంబంధించి అభయహస్తం డబ్బులు ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని నాగారం ఎంపీటీసీ గౌరు సుమతి అన్నారు. గత ప్రభుత్వం ఎల్ఐసీ నుంచి వచ్చిన డబ్బులను మహిళలకు చెల్లించే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ప్రస్తుతం అభయహస్తం డబ్బుల విషయాన్ని ప్రభుత్వంతో చర్చించి సత్వరమే చెల్లింపులు జరిగే విధంగా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం పదవికాలం ముగుస్తున్న సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమంలో సర్పంచ్‌లకు ఎమ్మెల్యే శాలువా కప్పి సన్మానించారు. పదవీకాలం పూర్తి అయ్యిందని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ప్రజాసమస్యలను పట్టించుకోకుండా ఉండకూడదని ప్రజాక్షేత్రంలో ఉంటూనే సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రేణికుంట్ల సునితప్రసాద్, వైస్ ఎంపీపీ బండ రత్నాకర్‌రెడ్డి, తహశీల్దారు చల్ల ప్రసాద్, ఎంపీడీఓ రామక్రిష్ణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎర్రగట్టు దేవస్థానంలో మహాన్నదానం



నవతెలంగాణ-హసన్‌పర్తి

అయోధ్య నగరంలో బాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన సందర్భంగా ఎర్రగట్టుగుట్ట దేవస్థానం ఆవరణ టీటీడీ కళ్యాణ మండపంలో సోమ వారం దాత మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు మహాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

పాఠశాలలో క్రీడా పోటీలు

నవతెలంగాణ-వేలేరు

మండలకేంద్రంలోని ఎంపీపీఎస్‌లో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆ పాఠ శాల హెచ్ఎం లీలాబాయి ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహిస్తున్న క్రీడా పోటీలను సర్పంచ్ కాయిత మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంబించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వసంతరాణి, విజయ, లీలారాణి, సుజాత, మాధవి, విద్యార్థులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-ధర్మసాగర్ /భీమదేవరపల్లి / ఎన్జీవోస్‌కాలనీ

మండల కేంద్రం ధర్మసాగర్, భీమదేవరపల్లి, హనుమకొండలోని మండల విద్యా వనరుల కేంద్రంలో పిఆర్టియు- తెలంగాణ క్యాలెండర్‌ను హనుమకొండ జిల్లా అధ్యక్షులు భీమో జు రాజేశ్వరయ్యచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి రావులకారు వెంకటేష్ ఆధ్వ ర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భీమోజు రాజేశ్వరయ్య చారి మా ట్లాడుతూ టీఎస్‌పిఆర్టియు వ్యవస్థాపక అ ధ్యక్షులు, టిపిసిసి అధికార ప్రతి నిధి గాల్‌రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పిఆర్టియు-తెలంగాణ రా ష్ట్ర, జిల్లా నాయకత్వం నిరంతరం కషి చేస్తుందన్నారు. పాఠశాల విద్యా కా ర్యక్రమాల విజయవంతానికి కృషి చేస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యల పై పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి గాల్‌రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి అని అ తని సారథ్యంలో విద్యారంగ సమస్యలను, సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలను పిఆర్టియు-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగులు, ఎమ్మార్సి సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి

నవతెలంగాణ-సంగెం

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక సోమవారం మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ ఆవరణలో జరిగింది.ఈ సదస్సులో టీఎస్ ఎన్పీడీసీఎల్ చైర్ పర్సన్ తిరుమల్ రావు పాల్గొన్నారు. సంగెం, కాపుల కనపర్తి, మచ్చాపూర్ సెక్షన్ పరిధిలోని రైతులు ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తులను స్వీకరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచులు,ఎంపీటీసీలు వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కలిసి విద్యుత్ అధికారులకు మండల కేంద్రంలో ఎలక్ట్రిసిటీ ఏడి కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఇచ్చిన లేఖను అధికారులకు ఈ కార్యక్రమంలో అందించారు. గత ప్రభుత్వ హాయంలో సంగెం మండల కేంద్రానికి రావలసిన ఎలక్ట్రిసిటీ ఏడి కార్యాలయాన్ని సంగెం మండల కేంద్రంలో నిర్మించకుండా గత సీఎండి గోపాల్‌రావు తన స్వప్రయోజనం కోసం సొంత గ్రామంలో దాదాపు రూ.45 లక్షలు వెచ్చించి కార్యాలయాన్ని ఏర్పాటు చేశారని, తద్వారా సంఘం వినియోగదారులకు ఏడి గారిని కలవాలంటే కాపుల కనపర్తి గ్రామానికి వెళ్లడానికి సరైన సౌకర్యం లేక విద్యుత్ వినియోగదారులు రైతులు ఇబ్బందికి గురి కావడం జరుగుతున్నదని, మండల కేంద్రం అన్ని గ్రామాలకు సమాన దూరం ఉంటుందని ప్రజలు ఎలాంటి ఇబ్బంది ఉండదని, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నచోటనే నూతనంగా ఏడి కార్యాలయాన్ని నిర్మించాలని కోరారు. వేదికలో హాజరైన విద్యుత్ అధికారులు సానుకూలంగా స్పందించారని దానిపై అధికారులకు నివేదిక సమర్పించి నిజానిజాలను పరిశీలించి సంగెం మండల కేంద్రానికి ఏడి ఆఫీసును నిర్మించడానికి ప్రయత్నిస్తామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి,మాజీ సర్పంచ్ జనగాం రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్,చింతలపల్లి గ్రామ సర్పంచ్ ఇండ్ల రవికుమార్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు అచ్చ నాగరాజు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆగపాటి రాజు,వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, రైతులు, విద్యుత్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

8

హనుమకొండ

మంగళవారం | జనవరి 23, 2024 | www.navatelangana.com

ఊగిసలాటలో దళితబంధు లబ్ధిదారులు

కోడ్ ముగిసిన గ్రౌండింగ్ కు రాని అధికారులు

నవతెలంగాణ-ఖానాపురం



స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటిన...! వెతలే తప్ప తలరాతలను మార్చిన గాథలు లేవు... నేడు దళిత బంధుతో ఆర్థిక స్వలంబన సాధించి దళి త కాలనీల్లో ప్రగతి బాటకు నాంది పలికె న 'దళితబంధు' పథకం ఎన్నికల కోడ్‌తో నిలిచిపోయింది. దీంతో గ్రామీణ ప్రాం తాల్లో ఎంపికైన లబ్ధిదారులు నిధులు వ స్తాయో ? రావోనని ఊగిసలాటలో ఉ న్నారు. వివరాల్లోకి వెళితే.. గత బీఆర్ ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపె ట్టిన దళిత బంధు పథకం కింద నర్సంపేట నియోజకవర్గానికి 1100 యూనిట్లు మంజూరు చేయగా ఖానాపురం మండ లానికి 140 యూనిట్ల కేటాయించారు. 98 మంది లబ్ధిదారులను ఎన్నిక చేసుకొని ఆన్లైన్ ప్రక్రియ సైతం పూర్తి కావడంతో లబ్ధిదారులు దళిత బంధుకు సంబంధించిన కరెంట్ అకౌంట్లను కేటాయించిన బ్యాంకులలో తీసుకొని బ్యాంకు ఖాతా పుస్తకాలను సంబంధిత కార్యాలయాల్లో సమర్పించారు. దళిత బంధు వస్తుంది బతుకులు బాగుపడతాయనే ఆశతో ఉన్న వారికి రాష్ట్రంలో ఎన్నికల కోడ్‌రావడంతో దళితబంధు పథకాన్ని తాత్కాలికంగా నిలిపివేశారు. అనంతరం జరిగిన పరి ణామాల్లో కాంగ్రెస్ పార్టీ కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఎన్నికల కోడ్ కూడా ముగిసి వారాలు గడుస్తున్న దళిత బంధు పథకంపై ఇంతవరకు ప్రభుత్వం ఎటువంటి స్పష్టతను ఇవ్వకపోవడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. దీనికి తోడు సోషల్ మీడియాలో పూటకో సమాచారం రావడంతో లబ్ధిదారుల పరిస్థితి గందరగోళంగా మారింది.

కొండంత ఆశతో ఎదురు చూస్తున్న లబ్ధిదారులు...

దళిత బంధు పథకం కింద ఎన్నికైన లబ్ధిదారులు ఆన్లైన్ ప్రక్రియ సైతం పూర్తి కావడంతో దళిత బంధు వస్తుందని ఆశతో ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం నుండి, అధికారుల నుండి ఎటువంటి స్పష్టత లేకపోవడంతో అసలు దళిత బంధు. ఉన్నట్లా.? లేసేసినట్లా.? అనే సందిగ్ధంలో ఉండిపోయారు. దళితబంధు పథకంలో ఎన్నికైన లబ్ధిదారుల ఆర్థిక సహాయం కలెక్టర్ ఖాతాలో వచ్చి ఉన్నాయని లబ్ధిదారులకు దళిత బంధు పథకం కింద ఆర్థిక సహాయం అందించాలని లబ్ధిదారులు సంబంధిత మెజిస్ట్రేట్ అధికారి కిరణ్ కుమార్, స్థానిక ఎంపీడీవో సుమనవాణికి వినతి పత్రాలు సైతం అందించారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి దళిత బంధు పథకం కింద ఎన్నికైన లబ్ధిదారులకు పథకాన్ని వర్తింపజేసి ప్రభుత్వం దళితులకు అండగా ఉండాలని కోరుతున్నారు. ప్రజలకు పార్టీలు ముఖ్యం కాదని ప్రభుత్వం ముఖ్యమని భావించి ప్రభుత్వ యంత్రాంగం పునరాలోచన చేసి లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించి తోడుగా ఉండాలని లబ్ధిదారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ప్రభుత్వం నుండి ఎటువంటి ఆదేశాలు రాలేదు : సుమనవాణి, ఎంపీడీవో ఖానాపురం



దళితబంధు పథకం కొనసా గిం పుపై ప్రభుత్వం, ఉన్నత అధికారుల నుండి ఎటువంటి ఆదేశాలు రాలేదు. అధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్య తీసుకుంటాం.

ప్రభుత్వం ఆదుకోవాలి : దాసరి రమేష్, లబ్ధిదారుడు



దళితబంధు పథకం కింద ఎన్ని కైన లబ్ధిదారులను ప్రభుత్వం ఆదు కోవాలి.. ఎంతో ఆశగా ఎదురు చూ స్తున్న మాకు నిరాశను కల్పించకుం డా దళిత బంధు పథకాన్ని కొనసా గించి దళితులకు ఆర్థికంగా తోడ్పా టునందించి ప్రభుత్వం ఆదుకోవాలి.

ట్రాన్స్ జెండర్‌లకు గౌరవం కల్పించేందుకు చర్యలు : కలెక్టర్

నవతెలంగాణ-వరంగల్

ట్రాన్స్ జెండర్ లకు సమాజంలో గుర్తింపు గౌరవం కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. వివిధసమస్యలను పరిష్కరించాలని ట్రాన్స్‌జెండర్స్ ప్రజావాణిలో మంత్రివర్యులకు దరఖాస్తు స మర్పించిన దృష్ట్యా ట్రాన్స్ జెండర్ సమస్యలపై ప్రభుత్వ అధి కారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మెప్మా ఆధ్వ ర్యంలో ట్రాన్స్ జెండర్లు కమ్యూనిటీ గుర్తింపు పొందే వి ధంగా చూస్తున్నామని పునరావాసం కల్పించేందుకు అదే విధంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ట్రాన్స్ జెండర్స్ కు ఐడికార్డ్స్, ఆధార్ కార్డులో మార్పులు, రేషన్ కార్డ్స్ మం జూరుపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజా పాలనలో ట్రాన్స్ జెండర్స్ ప్రభుత్వ పథకాలపై అందించిన దరఖాస్తు లను క్షుణ్ణంగా పరిశీలించాలని తొందరపాటులో దరఖాస్తు ను రిజెక్ట్ చేయవద్దని అధికారులకు చెప్పారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు అశ్విని తానాజీ వాకాడే, జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, డిఆర్డిఏ పిడి సంపత్ సంపత్ రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఫ్రూటీ పాయింటును ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

హనుమకొండలోని గ్రంథాలయం వద్ద మై పరివార్ ఆర్గానిక్ ఓపిసి ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫ్రూటీ పాయింటును వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి గ్రేటర్ వరంగల్ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి రసాయనాలు వాడని పండ్లు కూరగాయల జ్యూసులను మాత్రమే జ్యూస్ పరంగా అందిస్తామని మై పరివార్ కంపెనీ చెప్పినట్లు తెలియజేశారు ఇలాంటి స్వచ్ఛమైన జ్యూస్లని వాడితే ఆరోగ్య సమస్యలు దరిచేరకుండా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మై పరివార్ ఎం . డి.బొంత రాజు, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలు బంక సరళ మై పరివార్ ఈశ్వరరావు విజయలక్ష్మి నేతాజీ లక్ష్మణ్ అనిల్ బర్నే రాజు, సుధాకర్ రవికుమార్, మురళి,ఐత కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కార్మిక గుర్తింపుకార్డు... ప్రయోజనాలు మెండు : డీసీఎల్ రమేష్‌బాబు

నవతెలంగాణ-సుబేదారి



కార్మిక సంక్షేమం కోసం ప్రభు త్వం జారీ చేస్తున్న కార్మిక ఉపాధి కా ర్డు కలిగిఉన్న కార్మికులకు ఎంతో ప్ర యోజనం చేకూరుతుందని కార్మిక శా ఖ డిప్యూటీ కమీషనర్ రమేష్‌బా బు న అన్నారు. సోమవారం ఆయన 'న వతెలంగాణ'తో మాట్లాడుతూ హను మకొండ జిల్లాలో 1,75,628 మం దికార్డుహోల్డర్స్ ఉన్నారు. మేల్ వర్క ర్స్ 94,98 8, మంది మహిళా కార్మి కులు 80619 మందిఉన్నారు. ఇప్ప టి వరకు వివాహాలు, మెటర్నరీ, న్యాచురల్ డెత్, ఆక్సిడెంట్ డెత్ దరఖాస్తులు 6,447 అందగా అందులో 6087 మంది కార్మికులకు వారి వారి అకౌంట్లో నగదు జమ అయినట్లు డిప్యూటీ క మీషనర్ ఆఫ్ లేబర్ (డీసీఎల్) తెలి పారు. ఇంకా 360 మంది అప్లికేషన్స్ పెండింగ్ ఉన్నాయని ఆయన తెలిపా రు. 2023-2024 ఆర్థిక సంవత్సరం మొత్తం కార్మికశా ఖ నుండి గుర్తింపు కార్డు కలిగిన లబ్ధిదారులకువివాహ ప్రోత్సాహకాలు 1630 దరఖాస్తులకు గాను రూ.4, 89,61,036లు, 2935కేసులకు ప్రసూతి సహాయం కింద రూ.8,81,61,301 లు, ప్రమాదవశాత్తు మృతిచెందిన 141 కేసుల్లో రూ.8,88,35,320లు, సాధారణ మరణాలకు సంబంధించి 1131 కేసుల్లో రూ.14,63,92,598లు ప్రమాదాల్లో గా యపడిన ఆసుపత్రుల్లో చికిత్సపొందిన 247 మంది కార్మికులకు రూ.33,43,886 లు, పనుల్లో గాయపడి 25 శాతం, 50శాతం,100 శాతం అంగవైకల్యం ఉన్న 3 కేసుల్లో రూ.9,90,114లు అందించి నట్లు వివరించారు. దరఖాస్తులు, సంబంధిత సర్టిఫికెట్లను మీసేవ కేంద్రాల్లో డాక్యుమెంట్స్ అప్లోడ్ చేసి ఫిజికల్ గా అధికారులకు అందజేయాలని డీసీఎల్ అన్నారు. లేబర్ కార్డుతో చాలా ఉపయోగాలు ఉన్నాయని అర్హులైన ప్రతి ఒక్క భవన నిర్మాణ కార్మికుడు కలిగి ఉండాలన్నారు. ఈ లేబర్ కార్డు ఉద్దేశం తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ వెల్ఫేర్‌బోర్డు ద్వారా కార్మికులకు కానుకలు, నష్ట పరిహారం ఆర్థిక సహాయం అందిస్తుంది.

భవన నిర్మాణ, నిర్మాణాల్లో, ఇతర వర్కర్లు కుడా ఆర్థిక సహాయం చేస్తుంది. ప్రతి భవన నిర్మాణ కార్మికుడు తప్పక రిజిస్ట్రేషన్ చేసుకున్న కలిగి ఉండాలి. 18 నిండినప్పటి నుంచి 60 ఏళ్ల వయసు వరకు ఈ కార్డు పనిచేస్తుంది. లేబర్‌కార్డును 5 ఏళ్లకు ఒకసారి రెన్యూవల్ చేసుకోవాలి. 2017మే ఒకటి నుండి అమలులోకి వచ్చింది. కార్డు పొంది ఒక సంవత్సరం పూర్తయిన తర్వాత ఇవన్నీ అమల్లోకి ఉంటాయి.

కార్డుతో కలిగే ప్రయోజనాలు ...

కార్డు కలిగిన వారికి పాప గాని బాబు గాని జన్మిస్తే రూ.30 వేలు సహాయం ఇస్తుంది. రెండవసారి కూడా అందుతుంది. ఆడపిల్లలు ఉంటే పెళ్లికి రూ.30,000 వేలు, ఇద్దరు పిల్లల వివాహాలకు ఇస్తారు. సహజ మరణానికి రూ.1.30 లక్షలు ఆర్థిక సహాయం, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.6,30,000లు ఇస్తారు. ప్రమాదం ద్వారా 50శాతం అంగవైకల్యం ఏర్పడితే రూ.2.50 వేలు అందిస్తారు. 100శాతం అంగవైకల్యం ఏర్పడితే రూ.5లక్షలు అందజేస్తారు. 18 నుంచి 60 సంవత్సరాలు లోపు మధ్యలో ఉండాలి. సాధారణ మృతికి కార్మిక శాఖ నుండి జారీ చేసి గుర్తింపు కార్డు, గ్రామపంచాయతీ/మున్సిపాలిటీ నుంచి మరణ ధృవీకరణ పత్రం, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ, మృతిచెందినప్పటి ఫోటోలు. ప్రమాద మరణానికి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదై ఉండాలి. ఒకవేళ పోలీస్ కేసు ఎఫైర్ కాపీ రిపోర్టు, పోస్టుమార్టం రిపోర్టు, తహశీల్దార్ జారీ చేసిన ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, డెత్ ఫోటోలు, కార్డు పొందే సమయంలో ఎవరు పేరు అయితే నామినీలో ఉంటుందో క్లైము సమయంలో కూడా అదే పేరు వర్తిస్తుంది. నామిని పేరుపై అప్లికేషన్ లో ఉండాలి. నామిని ఆధార్ కార్డు, రేషన్ కార్డు , ఆరు ఫోటోలు ,బ్యాంక్ పాస్బుక్ ఫోటో ఉండాలి. సాక్షులుఇద్దరు సాక్షులు కూడా కావాలి సాక్షుల ఆధార ,మొబైల్ నెంబర్లు ఉండాలి .సాక్షులు తెలిసిన వ్యక్తులై ఉండాలి, అంతిమ సంస్కారాల్లో పాల్గొన్న వారై సాక్షులుగా ఉంటే చాలా మంచిది.నేరుగా ఆ లేబర్ డిపార్ట్మెంట్ నుంచి నామినికి ఖాతాలోకి నగదు బదిలీ అవుతుంది. చెక్కులు గాని వేరే ఇతర ఏమీ ఉండవు లేబర్ ఆఫీసు రహస్యంగా ఉంచుతారు .

వివాహ కానుక రూ.30వేలు ....

వివాహ కానుక పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి లేబర్ కార్డు రెగ్యులర్ అయి ఉండాలి. ఆ కార్డులో కార్డుదారు కుమార్తె పేరు ఉండి కార్మికుని ఆధార్ కార్డు ఉండాలి. బ్యాంక్ ఖాతా పాస్‌బుక్ రెగ్యులర్, రేషన్‌కార్డులో కూతురు పేరు, 4 పాస్ ఫోటో సైజు ఫోటోలు, వివాహ కానుకను కూతురు సంబంధించిన డాక్యుమెంట్స్ మ్యారేజ్ సమయంలో ఎస్ఎస్‌సి మెమో, పుట్టిన తేదీ సర్టిఫికెట్ / బోనఫైడ్ సర్టిఫి కెట్ ఉండాలి. పెళ్లి కూతురి వయసు 18 ఏళ్లు నిండి ఉండాలి. గ్రామ పంచాయతీ / మున్సిపాలిటీ / రిజిస్ట్రేషన్ కార్యాలయం నుండి జారీ చేసిన వివాహ నమోదు సర్టిఫికెట్ ఉండాలి. పెళ్లి సమయంలో తీసిన తాళికట్టే ఒకఫోటో, దండలతో ఒక ఫోటో, గ్రూప్‌ఫోటో ఉంటే మంచిది. అమ్మాయి, అ బ్బాయి తరుపున రెండు సెట్ల పెళ్లికార్డులు, ఇద్దరుసాక్షుల ఆధార్‌కార్డులు ఉండాలన్నారు.

అంతా పకడ్బందీగా నిర్వహిస్తున్నాము : రమేష్ బాబు, డీసీఎల్



కార్డు నిరుపయోగం అవుతుందనే 'నవతెలంగాణ' అడ గగా అదేం లేదు ఎల్ వోలు పకడ్బందీగా పరిశీలించిన తర్వా తనే కార్డులు జారీ చేస్తున్నారు. ఇప్పుడు అం తా ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవాలి. కార్మికుని వేలి ముద్ర తోనే రిజిస్ట్రేషన్ అవుతుంది. నేనువచ్చాక చాలాపెండింగ్ ఫైల్లక్లియర్ చేసాము.

పైసలిస్తేనే ఫైలు కదిలేది : కుసుమ శ్యాంసుందర్, శ్రమశక్తి, రాష్ట్ర కార్మిక నాయకుడు



హన్మకొండ, కాజీపేట సహాయ కార్మిక అధికారులు భవన నిర్మాణ కార్మికుల సహజ మరణం, ఆక్సిడెంట్లు మరణం, ప్రసూ తి సహాయం, పెళ్లి కానుక తదితర క్లెయిమ్‌లను కాజీపేట, హ నుమకొండ, నర్సంపేట, పరకాల సహాయ కార్మిక అధికారులు డబ్బులు ఇస్తేనే మంజూరు చేస్తున్నారు. లేదంటే ఫైలు రాలేదని చెబుతూ, కావాలని రిజెక్ట్‌లో పెడుతున్నారు. డబ్బులు ఇచ్చిన వారి ఫైల్స్ ముం దు కు వెళ్తున్నాయి. ముందుగా క్లెము కోసం మీ సేవలో అప్లై చేసుకున్న డబ్బులు ఇవ్వ కపోవడం వలన వారి ఫైల్స్ పక్కన పెడుతున్నారు. గతంలో పై అధికారుల దృష్టికి ఎన్నిసార్లు పోయినా చూసి చూడనట్లుగా చెప్తున్నారు. 3వేలకు పైగా క్లెయిమ్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి.

చాలా కాలం ఆలస్యం అవుతుంది : టీ. ఉప్పలయ్య, సీఐటీయూ అనుబంధం, యూబిడబ్ల్యూయూ జిల్లా కార్యదర్శి



కార్మికులు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిజమైన కార్మికు లు దరఖాస్తు చేసుకుంటే మాత్రం నెలలు పడుతూ ఉంది పైర వీకర్లు, మీసేవ నిర్వాహకులు, కార్డుకు 500 నుంచి 800 వంద లు వసూళ్లు చేసి, ఎ.ఎల్.ఓ లకు ముట్ట చెప్పితే, పైరవికార్లుచే ముందు చేస్తున్నారు. బయోమెట్రిక్ సిస్టంతో కార్మికులకు చాలా ఇబ్బందులు పడుతున్నారు. మీసేవా కేంద్రం నిర్వాహకులు, పైరవీకారులు, లేబర్ అధికారులు కుమ్మక్కై, త్వరగా చేస్తున్నారు. కార్మికులు, కార్మిక సంఘాలనాయకులు ఫైల్స్‌లీసుకెళ్తే చాలాకాలం పెండింగ్‌లో ఉంటున్నాయి.